టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 16 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 251 | పేజీలు 09 | వెల : 6/-

మిషన్ భగీరథలో నకి "లీలలు"

- ఔట్ సోర్సింగ్ లో నకిలీ ఉద్యోగుల పేరిట రికార్డులు? ● డీఈ డ్రైవర్ సైతం వాల్వ్ ఆపరేటర్..?
- లోతుగా విచారణ చేస్తే బాగోతం బట్టబయలు.. ● ఏండ్లుగా సాగుతున్న కుంభకోణం?
- విజిలెన్స్ విచారణ జరిగేనా..?

2లో..

నేడే ఎన్నికల నగారా

- 543 లోక్‌సభ స్థానాలు, నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నేడు షెడ్యూల్ విడుదల
- ఏడు దశల్లో ఎన్నికలు జరిగే అవకాశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

18వ లోక్‌సభతో పాటు, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. ఇందుకు సంబంధించి నేడు(శనివారం) షెడ్యూల్ విడుదల కానుంది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కొత్త ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేష్ కుమార్‌తో కలిసి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు, ఆంధ్రప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, ఒరిస్సా, సిక్కిం రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అసెంబ్లీతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌కు విభజన, ఆర్టికల్ 370 రద్దు తరువాత తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 175, ఒరిస్సాలో 147, అరుణాచల్ ప్రదేశ్‌లో 60, సిక్కింలో 32 అసెంబ్లీ స్థానాలకూ ఎన్నికలు జరగబోతున్నా యి. అలాగే ఇటీవల మరణించిన, ఇతర కారణాలతో దేశ వ్యాప్తంగా ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాల్లోని సీట్లకు ఉప ఎన్నికలు ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే నందిత లాస్య మరణంతో ఖాళీ అయిన తెలంగాణలోని కంటోన్మెంట్ సీటుకు కూడా షెడ్యూల్ ప్రకటిం చే ఆస్కారం ఉంది. కాగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులు ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి కసరత్తు పూర్తి చేశారు. దీని ఆధారంగా ఈ నెల 13నే షెడ్యూ ల్ విడుదల చేయాలని ఈసీఐ ముందుగా భావించింది. అయితే గత ఫిబ్రవరి 14న ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. మరోవైపు మార్చి 8న అన్యూహ్యంగా మరో కమిషనర్ అరుణ్ గోయల్ కేంద్ర ఎన్నికల కమిషనర్ పదవి నుంచి తప్పుకున్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం పడింది. అయితే తాజాగా ఖాళీ అయిన రెండు ఈసీ స్థానాలను కేంద్రం భర్తీ చేయడం, వారిద్దరూ బాధ్యతలు స్వీకరించడంతో షెడ్యూల్‌కు లైన్ క్లియరైంది.

గతంలో మాదిరిగానే ఏడు దశల్లో ఎన్నికలు

మిగతా 9లో..

ఎమ్మెల్సీ కవిత అరెస్టు

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అదుపులోకి తీసుకున్న ఈడీ

- ఆరు గంటలకు పైగా ఇంట్లో సోదాలు
- నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తత
- ఈడీ అధికారులతో కేటీఆర్, హరీశ్ వాగ్వాదొం ఢిల్లీకి తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలనే ఈడీ అధికారుల ప్రయత్నాలకు ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల నుంచి ప్రతిఘటన ఎదురై తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది. చివరికి తాము వేసుకున్న వ్యూహం ప్రకారమే ఈడీ అధికారులు కవితను రాత్రి ఢిల్లీకి విమానంలో తీసుకెళ్లారు.

స్కాంలో కవితదే కీలక పాత్ర : ఈడీ ఆరోపణలు

గత కొంత కాలంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితను ఈడీ అరెస్ట్ చేయనున్నట్టు వార్తలు వెలువడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా, ఈస్కామ్‌లో కవిత పీఏ అయిన అశోక్ అప్రూవర్‌గా మారి.. కోర్టు ముందు ఇచ్చిన వాంగ్మూలం కవితను అరెస్ట్ చేయటానికి ఈడీ అధికారులకు పెద్ద ఆధారంగా నిలిచినట్టు తెలుస్తున్నది. గత ఏడాదిన్నర కాలంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెలుగు చూసి ఢిల్లీ నుంచి తెలుగు రాష్ట్రాల వరకు ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ స్కామ్‌లో సౌత్ ఇండియా గ్రూపు తరఫున కవిత కీలక పాత్ర పోషించి, భారీ మొత్తంలో అవినీతికి పాల్పడ్డట్టు ఈడీ నుంచి ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా, సౌత్ ఇండియా గ్రూపునకు చెందిన సిండికేట్‌కు మద్యం దుకాణాలు లభించేలా చేయటంలో కవిత కీలక పాత్ర పోషించారనీ, ఇందులో భారీ ఎత్తును ముడుపులు చేతులు మారాయని ఈడీ ఆరోపణలు ఉన్నాయి.

ఈడీ నోటీసులపై సుప్రీంకోర్టులో కవిత పిటిషన్‌పై 19న విచారణ

మరోవైపు, కవిత సన్నిహితుడిగా పేర్కొనబడే రామచంద్రపిళ్లై సైతం ఈ కేసులో మొదట అప్రూవర్‌గా మారి, కవితకు వ్యతిరేకంగా వాంగ్మూలమిచ్చి తర్వాత దానిని వెనకకు తీసుకునే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే, కవితను గతేడాది మార్చి నెలలోనే మూడు సార్లు కేంద్ర దర్యాప్తు బృందాలు ఈ కేసులో ప్రశ్నించాయి. కాగా, తాజాగా ఈడీ ఇచ్చిన నోటీసులను సుప్రీంకోర్టులో కవిత సవాలు చేయగా.. దానిపై ఈనెల 19న న్యాయస్థానం విచారణను చేపట్ట నున్నది. ఈ నేపథ్యంలో నాటకీయ ఫక్కీలో ఢిల్లీ నుంచి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ జోగెందర్ నేతృత్వంలోని 12 మంది సభ్యుల ఈడీ ప్రత్యేక బృందం.. బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో చేరుకొని సోదాల సెర్చ్ వారెంట్‌ను చూపించి మరీ చర్యలకు దిగింది. వీరితో పాటు ఐటీ అధికారులు కూడా సోదాల్లో పాల్గొన్నారు.

ఈడీ సోదాలు.. భారీగా చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

మొదట కవితకు చెందిన సెల్‌ఫోన్లతో పాటు లోపల ఉన్నవారి సెల్‌ఫోన్లన్నింటినీ స్వాధీనపర్చుకున్న అధికారులు.. కవిత నివాసంలో అణువణువునా సోదాలు నిర్వహించినట్టు తెలిసింది. నివాసం ప్రధాన గేట్లను మూసివేసి, బయటవారిని ఎవరినీ లోనికి అనుమతించకుండా కట్టుదిట్టంగా సోదాలు జరిపారు. కవిత నివాసంలో ఈడీ సోదాలు నిర్వహిస్తున్నట్టు తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని సోదాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. కవిత నివాసంలోకి ప్రవేశించాలని వారు చేసిన ప్రయత్నాలను పోలీసులు నిరోధించారు. మరోవైపు, కవిత నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులను.. కవిత తరఫు న్యాయవాదులు సోమభరత్, మరికొందరు ఈ సోదాలపై ప్రశ్నించినప్పటికీ.. వారు ఏ మాత్రమూ స్పందించకుండా తమ పనుల్లో నిమగమయ్యారు.

కవిత ఇంటికి చేరుకున్న కేటీఆర్, హరీశ్.. అధికారులతో వాగ్వాదం

ఇంకోవైపు, హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి చెందిన

మిగతా 9లో..

ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు

ముఖ్య అతిథిగా హాజరైన సిఎం రేవంత్

ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత మాది అని వ్యాఖ్య

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్, ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుకు ఇచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేన్లు రద్దు చేస్తామని మోడీ, అమిత్ షా అంటున్నారని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేయడం మోదీ, అమిత్ షా వల్ల కాదు అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేలా చూసే బాధ్యత మాది అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైనారిటీ స్కూళ్లకు, రెసిడెన్షియల్స్ భవనాల కోసం

మిగతా 9లో..

ఇది బిజెపి, కాంగ్రెస్‌ల కుట్ర

7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

గర్భిణీ స్త్రీలు వైద్యుల సలహాలు పాటిస్తూ, బలవర్ధకమైన, పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ డైసీ సూచించారు. పట్టణంలోని యాపల్ అంగడి బజార్ అంగన్వాడీ కేంద్రం-2లో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పట్ల పోషక విలువల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డైసి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు పోషక ఆహార లోపంతో, రక్తహీనత, పోషక లోపం కారణాల వల్ల కొన్ని సందర్భాలలో గర్భస్రావంతో గర్భిణీ స్త్రీలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వివరించారు. వైద్యులు సూచించిన మందుల తోపాటు ప్రకృతి సిద్ధంగా లభించే పోషక విలువలు కలిగిన రాగులు సజ్జలు, జొన్నలు, కర్రలు, గోధుమలు మొదలైన చిరుధాన్యాలను సైతం ఆహారంగా తీసుకోవాలని, తద్వారా రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పాలు, గుడ్డు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని,పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్, ఏఎన్ఎం లు అనిత, జ్యోతి, రాజేశ్వరి, అంగన్వాడీ సిబ్బంది హేమలత, ఆశ లు తదితరులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం-1 సంఘబంధం అధ్యక్షురాలుగా కుంభం రమణ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం జాజిరెడ్డిగూడెం గ్రామ సంఘ బంధం జాజిరెడ్డిగూడెం-1 అధ్యక్షు రాలుగా కుంభం రమణ ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షురాలుగా మాదగాని సురాంభ,కార్యదర్శి దేవరకొండ సోమనర్సమ్మ, కోశాధికారి నోముల స్వాతి,సంయుక్త కార్యదర్శి పగిడిమర్రి లక్ష్మి లను శుక్రవారం ఓట్లు వేసి సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.సంఘ బంధ సభ్యులకి ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా పనిచేస్తామని వారన్నారు.

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కి వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను వెంటనే పూర్తి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలకు మాల కులస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెంటల కరుణకుమార్ మాట్లాడుతూ మాకు ఉండబడిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలంలో చుట్టూ ప్రహరీ గోడ, భవనం మరియు స్మశాన వాటిక ఏర్పాటు పనులను ప్రారంభం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మన న్యూస్ ఎండి రెంటాల కరుణ కుమార్, బైరిక నరేష్, గండమల్ల యల్లేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ హేయమైన చర్య

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

తప్పుడు కేసులు బనాయించి భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు గుండగాని సోమేష్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ దర్యాప్తు సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల పైన కక్ష సాధింపు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచడానికి పకడ్బందీ వ్యూహమేనన్నారు. కవితను అరెస్టు చేయమంటూనే అన్యాయంగా అరెస్ట్ చేశారన్నారు. కవిత పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భైరబోయిన రామలింగయ్య,అర్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్, టిఆర్ఎస్వి నాయకులు లొడంగి లింగరాజు,పేర్ల గణేష్ యాదవ్,దేశగాని శంకర్,నిద్ర సంతోష్, గంట సోమనాదం, తండు దశరదా,సంద సుమన్,మద్దెల దానియేల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అఫ్ ఫిలోసోఫీ జె ఎన్ టి యూ హెచ్ విద్యార్థిని కళ్యాణి కి అరుదైన గౌరవం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి జె ఎన్ టి యూ హెచ్ లో పి హెచ్ డి డిగ్రీ ఇన్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో రీసెర్చ్ ఆన్ రిమోవల్ ఆఫ్ అమ్మోనియా బై ఆక్టివేటెడ్ స్లడ్జి ప్రాసెస్ , జీయో లిటిస్ అండ్ అడ్వాన్సడ్ ఆక్సిడేషన్ ప్రాసెస్ ఫ్రమ్ సింతేటిక్ అండ్ ఇండస్ట్రియల్ వెస్ట్ వాటర్స్, పూర్తిచేసినందుకు గాను విద్యార్థిని జి.కళ్యాణి కి డాక్టరేట్ అఫ్ ఫిలోసోఫి అవార్డును ప్రకటించిన జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్. ఇందుకు సంబందించిన నోటిఫికేషన్ ను విడుదల చేయడం జరిగింది...

మిషన్ భగీరథలో నకి "లీలలు"

- ఔట్ సోర్సింగ్ లో నకిలీ ఉద్యోగుల పేరిట రికార్డులు?
- డీఈ డ్రైవర్ సైతం వాల్వ్ ఆపరేటర్..?
- లోతుగా విచారణ చేస్తే బాగోతం బట్టబయలు..
- ఏండ్లుగా సాగుతున్న కుంభకోణం?
- విజిలెన్స్ విచారణ జరిగేనా..?



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మిషన్ భగీరథ తెలంగాణ గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో 43,791కోట్ల బడ్జెట్‌తో తెలంగాణ ప్రభుత్వం ఈ మిషన్ భగీరథను ప్రారంభించింది. దీంట్లో వేలాది మంది ఔట్ సోర్సింగ్ వాల్వ్ ఆపరేటర్ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో బర్తి చేశారు.ఈపోస్టులను భర్తీ చేయడానికి స్థానిక మెగా కంపెనీకి అవకాశం కల్పించారు. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, డ్రాయింగ్‌ల ప్రకారం భగీరథ ట్యాంకులు, గ్రామాల్లోకి నీటిని వదలడం వీరి విధి. ప్రతిరోజూ ఫీల్డ్‌లో తనిఖీలు నిర్వహించడం,గ్రామాల్లో నీటి సరఫరాపై సెక్రెటరీలతో ధ్రువీకరణ రికార్డులు అప్‌డేట్ చేసి, ఫోటోలు తీసి వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయడం, ఉన్నతాధికారులకు పంపడం తదితర పనులు చేయాలి. మెగా కంపెనీ అనుబంధ సంస్థ ద్వారా వారంతా రిక్రూట్ అయ్యారు. అయితే దీన్ని అదునుగా చేసుకొని పని చెయకున్నా నకిలీ వ్యక్తులను పని చేస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తూ భగీరథ అధికారులు తమ జేబులు నింపుకొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బోధన్ డివిజన్ లో బోధన్, రెంజల్, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు కలుపుకొని మొత్తం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 39 మంది ఉండగా రికార్డులు మాత్రం అంతకు ఎక్కువే ఉన్నట్లు అధికారులు చూపుతున్నారు. బోధన్ డివిజన్ లో 7 గురు సుపరువైజర్లు, ఇంజినీర్ లు పని చేస్తున్నారు. అలాగే వాల్వ్ ఆపరేటర్లు బోధన్ మండలంలో 11మంది, రెంజల్ లో ముగ్గురు, ఎడపల్లిలో 4గురు, నవీపేట్ మండలంలో12మంది, ఒక స్వీపర్, ఒక వాచ్మెన్ పనిచేసున్నారు.మొత్తానికి సుమారు 39 మంది పనిచేస్తుండగా అధికారులు మాత్రం తమ అటెండెన్స్ రిజిస్టర్ లలో 45 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నట్లు చూపిస్తున్నారు. ఇందులో దీపక్, రతన్ దీప్, అతేషాం అహ్మద్, వెంకటి అనేవ్యక్తుల పేర్లు ఉండడం విశేషం. వీరంతా పని చేస్తున్న వాళ్ళు మాత్రం కాదు అనే ఆరోపణలు ఉన్నాయి..

ఆన్లైన్లో ఇంకెంత మంది అపరేటర్లో...?

ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వారితో పాటు కొంత మంది నకిలీలను కూడా కలుపుకొని అటెండెన్స్ రిజిస్టర్ లలో 45 మందిని చూపిస్తున్న అధికారులు ఆన్లైన్లో ఇంకెంత మంది వాల్వ్ ఆపరేటర్ లుగా చూపిస్తున్నారో మరి. గతంలో ఇలాంటి ఘటనపై ఫిర్యాదులు వెల్లువెత్తగా సంబంధిత అధికారులు జాగ్రత్త పడి కొంతమంది పేర్లను అటెండెన్స్ రిజిస్టర్ లలో నుండి వారిని తొలగించినట్లు విశ్వసనీయ సంచారం. అయితే రిజిస్టర్ లలో నుండి తొలగించిన వారిని ఆన్లైన్లో తొలగించారో లేదో కానీ, ప్రస్తుతం మాత్రం నకిలీ ఆపరేటర్ ల పేరుతో వారికి సంబంధించిన వేతనాలు విడుదల అవుతున్నట్లు తెలుస్తోంది. మరి ఆ నకిలీ భగీరథ అపరేటర్ల వేతనాలు ఎవరి జేబుల్లో పడుతున్నాయో ఆభగీరథునికే తెలియాలి.

భగీరథ డీఈ డ్రైవర్ కూడా ఆపరేటరేనా..?

వివిధ శాఖల్లో కింది స్థాయి ఉద్యోగులు తప్పిదాలు చేస్తే పై స్థాయి అధికారులు చర్యలు తీసుకొంటారు. అయితే ఆ పై అధికారే తప్పులు చేస్తే ఎవరు చర్యలు తీసుకునే వారు లేరనే ధీమాతో తప్పుల మీద తప్పులు చేస్తుంటారు. అలాంటిదే మిషన్ భగీరథ లో జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. మిషన్ భగీరథ డీఈ తన కారు డ్రైవర్ ను సైతం భగీరథలో వాల్వ్ ఆపరేటర్ గా రికార్డుల్లో చూపుతున్నారు. డీఈ డ్రైవర్ వెంకటి పేరుతో ప్రతీ రోజు తన పేరుమీద అటెండెన్స్ రికార్డుల్లో సంతకం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే డీఈ డ్రైవర్ వెంకటి, వాల్వ్ ఆపరేటర్ వెంకటి వేరువేరా లేక ఒక్కరేనా అని క్షేత్రస్థాయిలో విచారణ చేపడితే వెంకటి అనే పేరుతో వాల్వ్ ఆపరేటర్ ఎవరూ లేరని ఆ ఇద్దరూ ఒక్కరే నని పలువురు పేర్కొన్నారు. మిషన్ భగీరథలో రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారులు చేపడుతున్న తనిఖీల్లో ఇలా ఔట్ సోర్సింగ్ పేరిట పెద్ద ఎత్తున కుంభకోణానికి పాల్పడుతున్న వ్యక్తులపై విజిలెన్స్ అధికారులు ఎలాంటి నివేదికలు ప్రభుత్వానికి అందిస్తారో,ఎలాంటి ఎవరెవరి పై చర్యలు తీసుకొంటారో వేచి చూడాల్సిందే మరి..



మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గర్భాశయ కాన్సర్‌పై విద్యార్థులకు అవగాహనా

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సర్వైకల్ క్యాన్సర్.. మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది అని కావున ప్రతి ఒక్క మహిళా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి అన్నారు. కుత్బుల్లాపూర్ నిజాంపేట్ పరిధిలోని జెడ్.పి.టి.సి పాఠశాలలో విద్యార్థులకు గర్భాశయ కాన్సర్ పై అవగాహనా సదస్సును మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఎల్ వీ శివ రెడ్డి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి, జనరల్ ఫీజిషన్ డాక్టర్ అఖిలేష్, గైనకాజలిస్ట్ డాక్టర్ శివంక లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడు తోంది. దీంతో కచ్చితంగా ముందు నుంచే ఇది ఎందుకు వస్తుంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రతి ఒక్కరు తెలు సుకోవాలి. అంతే కాకుండా యుక్త వయస్సులో కలవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని, అలాంటి ఆలోచనలను దూ రం పెట్టి ఈ వయసులో చదువు పై ద్రుష్టి సారించాలని అన్నారు. అనంతరం డాక్టర్ శివంక మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది గర్భాశయంలోని కణాలకి వచ్చే ఒక రకమైన క్యాన్సర్. లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్ హ్యూమన్ పాపిల్లో మావైరస్ కి సంబంధించిన వివిధ జాతులు సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతాయి. హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి గురైనప్పుడు, శరీర ఇమ్యూనిటీ కారణంగా సాధారణంగా వైరస్ హాని చేయకుండా అడ్డుకుంటుంది. కొందరిలో వైరస్ సంవత్సరాలు జీవించి ఉంటుంది. కొన్ని సర్వైకల్ కణాలు.. క్యాన్సర్ కణాలుగా మారతాయి. స్క్రీనింగ్ టెస్ట్, హెచ్.పి.వి ఇన్ఫెక్షన్ నుండి రక్షించే వ్యాక్సిన్‌ని తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు అని ప్రతి మహిళా ఈ కాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో హాస్పిటల్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, పాఠశాల విద్యార్థులు సుమారు 1000 మంది పాల్గొన్నారు.

రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ సేవల హెనరింగ్ అఫ్ ఎక్సలెన్స్ అవార్డు..

హర్షం వ్యక్తం చేసినహాస్పిటల్ స్టాఫ్, ఎన్ యోబు సీఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సమాజానికి రామ్ దేవ్ రావు హాస్పిటల్ చేస్తున్న సేవలను గుర్తించి మెడ్ గేట్ టుడే మాస పత్రిక , ఎం టీ ఇండియా హెల్త్ కేర్ వారు హెనరింగ్ అఫ్ ఎక్సలెన్స్ అవార్డు 14/03/2024 న అత్యంత అనుభవజులైనా సి ఓ ఎల్ డాక్టర్ కే కమలాకర్ మెడికల్ డైరెక్టర్ కి మోస్ట్ ప్రామిసింగ్ హెల్త్ కేర్ లీడర్ ఇన్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మేనేజ్మెంట్ అవార్డు ను బొంబాయి లో ప్రదానం చేసారు. సి ఓ ఎల్ డాక్టర్ కే కమలాకర్ లక్ష్మి దంపతులకు ప్రదానం చేసారు ఈ విషయం తెలియజేయడానికి సంతోషం గ ఉందిఅని హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ రామ్ దేవ్ రావు, మీరా రావు ప్రశాంత్ రెడ్డి , అపర్ణ రావు, తెలిపారు .ఈ సందర్భంగా సి ఓ ఎల్ డాక్టర్ కే కమలాకర్ కిడాక్టర్స్ ,నుర్సుస్, అడ్మిన్, అండ్ స్టాఫ్ అందరూ ఆనందం తెలియ జేశారు అని డాక్టర్ ఎన్ యోబు (సీఈఓ) తెలిపారు .

కార్మికుడు సంతోష్ కి రావలసిన గ్రాడ్యువిటీ ఇప్పించిన...

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

రవి సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసిన కార్మికుడు సంతోష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ ఇండస్ట్రియల్ ఆకృతి ఎంటర్ప్రైజెస్" కంపెనీలో సంతోష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో ఉద్యోగం మానేయడం జరిగింది... సంతోష్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యువీటి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన గ్రాడ్యువీటి 45 వేల రూపాయలను ఇప్పించారు... కార్మికుడు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,సుదర్శన్,జగన్,ప్రేమ్,బాబు రావు,తదితరులు పాల్గొన్నారు..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

"బార్" ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

398 మంది న్యాయవాదులకు ఓటు హక్కు

18 నుంచి 20 వరకు నామినేషన్లు, 28న పోలింగ్ ప్రక్రియ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ బార్ అసోసియేషన్ 2024-25 వార్షిక ఎన్నికల నోటిఫికేషన్ ను ప్రధాన ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది ఆమిదాల సుదర్శన్, సహాయ ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నారాయణ దాసు శుక్రవారం విడుదల చేశారు. 500 పైగా న్యాయవాదులు ఉన్నారని కాని ఓటరు జాబితా ప్రకారం 398 మంది న్యాయవాదులు ఓటు హక్కును కలిగి ఉన్నారని వారు తెలిపారు. మార్చి 18 నుంచి 20 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 21న నామినేషన్ల పరిశీలన, 22న పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన చేసి మార్చి 28న నిజామాబాద్ జిల్లా కోర్టు లోని బార్ ఛాంబర్ లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. బార్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, లైబ్రరీ కార్యదర్శి, కోశాధికారి, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి, మహిళ ప్రతినిధి పదవులకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. 10 మంది కార్యవర్గ సభ్యుల పదవులకు సైతం నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చని అన్నారు. ఎలెక్షన్ నోటిఫికేషన్ లో విధివిధానాలు ఉన్నాయని తెలిపారు. నోటిఫికేషన్ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు దేవదాసు, ప్రధాన కార్యదర్శి భాగి చరణ్, న్యాయవాదులు బండారి కృష్ణనంద్, తులసి దాసు, జె. వెంకటేశ్వర్, వి. భాస్కర్, ఝాన్సీ, భాను చందర్, మంజీత్ సింగ్, శ్రీమాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్, మంత్రి పొన్నం, ఎమ్మెల్యే యశస్వినిల చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసి కార్పోరేషన్ ప్రకటించినందుకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిల చిత్రపటానికి పాలభిషేకం చేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్లకొండ తార, సీనియర్ నాయకులు కాసారపు ధర్నారెడ్డి,రెడ్డి రాజుల రమేశ్,ఓడపెల్లి రవీందర్, రాంచంద్రు నాయక్,పారిపెల్లి శ్రీను,తోటకూరి పాండు కృష్ణ,ఓయూ జెఎసి నాయకుడు ఇప్ప పృథ్విరెడ్డి,మహ్మద్ రసూల్,బోనగిరి యాకస్వామి,వంగ దశరథ,మండల బిసిసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేశ్,ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,తోటకూరి వెంకన్న,తోటకూరి రమేశ్,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,ఆయా గ్రామాల అధ్యక్షకార్యదర్శులు,యూత్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో మరమ్మతులు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజలు సహకరించాలి ఏఈ తరుణ్

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి, ఉప్పరపల్లీ గ్రామాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ లలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న కారణంగా శనివారం (16-03-24) రోజు ఉదయం 09:00 గంటల నుండి 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏ.ఈ తరుణ్, ఏ.డీ.ఈ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. అందుకు ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామస్తులు, అలాగే ల్యాబర్తి సబ్ స్టేషన్ పరిధిలో ల్యాబర్తి, కొత్తపల్లి, టేకులతండా, కొత్తూరు గ్రామాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శంకర్ పల్లి లో మున్సిపాలిటీ ఆస్తి పన్నులు తగ్గాయి..!

టైమ్స్ఆఫ్ వార్త - శంకర్ పల్లి

శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వ్యాపార సముదాయాల యజమానులకు గత రెండు సంవత్సరాలు నుండి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్న మున్సిపాలిటీ ఆస్తి పన్ను వ్యవహారము కొలిక్కి వచ్చింది, గత సంవత్సరం పెరిగిన ప్రాపర్టీ టాక్స్ లను తగ్గించమని మున్సిపాలిటీ కౌన్సిల్ చేసిన తీర్మానము ను ముందు పెట్టుకొని స్థానిక సమస్యను పై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకుపోయి స్థానిక పరిస్థితులను వివరించి టాక్స్‌ల తగ్గింపును తీసుకు రావడంతో మున్సిపాలిటీ పాలకవర్గం కమిషనర్ సఫలీకృతులయ్యారు గతంలో గృహాలకు 100కు 15 పైసలుగా ఉన్న ఆస్తి పన్ను ప్రస్తుతం కూడా అదే స్థితిలో కొనసాగగా వ్యాపార సముదాయాలలో వందకు ఒక రూపాయి గా ప్రాపర్టీ టాక్స్ ను నిర్ణయించగా అట్టి వ్యాపార సముదాయాల ఆస్తి పన్నును ఒక్క రూపాయికి బదులుగా గతంలో ఉన్న మాదిరిగానే 30 పైసలు గా మార్చారు. ఈ పరిణామాలతో శంకర్పల్లి పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది.

ప్రెస్ అకాడమీ చైర్మన్ కు టీజేఎస్ఎస్ నాయకులు రంగనాయకులు శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.శ్రీనివాస్ రెడ్డిని టీజేఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగనాయకులు శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ఎస్ నాయకులు ప్రకాష్,పరమేష్,వీర కత్తుల శ్రీనివాస్, శివకుమార్,బాల్ రాజ్, బింగి సత్తయ్య, గాడేపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్‌కి మెమోరాండం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

శుక్రవారం నాడు రైల్వే మూడో లైన్ అండర్ బ్రిడ్జి సిగ్నల్ సిస్టం పరిశీలనకు పాతర్లపాడు 113 గేటు వద్దకు విచ్చేసిన సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ కి గ్రామ ప్రజల తరఫున గ్రామ ఎంపీటీసీ బొర్రా ప్రసాదరావు తాజా మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, తాజా మాజీ ఉప సర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో గ్రామ రైతులు ప్రజలు కలిసి పాతర్లపాడు 113 గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రైల్వే క్వార్టర్స్ నుండి పాతర్లపాడు ఎస్సీ కాలనీ వరకు రోడ్డుకు ఎడంపక్కన డ్రైనేజీ వాల్ మంజూరు చేయాల, నాగులవంచ రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ దగ్గర ప్రయాణికులకు సౌకర్యాల,రెండు వైపులా వంతెన గురించి మరియు పాతర్లపాడు నుండి త్రిబుల్ వన్ అండర్ బ్రిడ్జి వరకు రైల్వే హద్దులో కిలోమీటర్ వరకు రోడ్డు మంజూరుకు అనుమతివ్వాలని ఇట్టి సమస్యల గురించి వారి దృష్టికి తీసుకువచ్చి గ్రామస్తుల తరఫున ఇట్టి సమస్యలపై మెమోరాండం టిఆర్ఎం కి ఇవ్వడం జరిగింది . వారు ఇట్టి సమస్యలపై సానుకూలంగా స్పందించినారు . కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజలు పాల్గొనడం జరిగింది

కుమ్మర (శాలివాహన) కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఆర్‌టిఐ, సామజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి కుమ్మర

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కుమ్మర (శాలివాహన) కార్పొరేషన్ ను తక్షణమే ఏర్పాటు చేసి కుమ్మరుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆర్ టి ఐ, సామాజిక కార్యకర్త,సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి కుమ్మర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చంపాపేట్ లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా అన్ని కులాల అభివృద్ధి కోసం పలు కార్పొరేషన్ లు ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కానీ ప్రపంచానికి నాగరికత నేర్పిన కుమ్మరులు నేడు ఆర్థికంగా గాని, వృత్తి పరంగా గాని, రాజకీయం పరంగా గాని అత్యంత వెనుకబడి ఉన్నామని తమ కులం అభివృద్ధి చెందెందుకు కుమ్మరులను గుర్తించి కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కోసం కుమ్మర కార్పొరేషన్ సాధాన కోసం సంఘాలకతీతంగా కుమ్మరులంతా కలిసి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైదని, పోరాటాలతోనే సాధించించుకుంటామని పిలుపునిచ్చారు. స్వతంత్రం వచ్చి నేటికీ 76 సంవత్సరాలు అవుతున్నా కానీ చట్ట సభలకు ఆమడ దూరంలో ఉన్నామని, రోజు రోజుకి కుమ్మరులు పేదరికంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,, ఏ ప్రభు త్వాలు కూడా కుమ్మరులను గుర్తించడం లేదని ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్రంలో నూత నంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనైనా కుమ్మరు లను గుర్తిస్తారని ఎదురుచూశామన్నారు. కానీ అలాంటిదేది కనిపించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరులు కూడా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని గుర్తు చేశారు.కుమ్మర కులాన్ని తక్షణమే గుర్తించి కుమ్మర కార్పొరేషన్ ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కుమ్మరులంతా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ పట్ల హర్షం

కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు : తూము వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపులకు సరైన న్యాయం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలగ కృషి చేస్తుందని, అలాగే కార్పొరేషన్ విషయంలో బీసీ లో ఉన్న అన్ని వర్గాలకు సరైన న్యాయం జరిగినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తూము వేణు మాట్లాడుతూ, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన, తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లో ఉన్న మంత్రులకు, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు,

ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అనంచిన్ని వెంకటేశ్వర రావు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రజాస్వామ్యం ఫరిడవిల్లెందుకు అక్షరాస్త్రాలతో సమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వర్తిస్తున్న పాత్రికేయులను 2024లో ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు ద్వారా సత్కరించి గౌరవించాలని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్ణయించడం జరిగిందని ఆ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అనంచిన్ని వెంకటేశ్వర రావు వెల్లడించారు. శుక్రవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అక్షరాన్నే నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న తెలుగు జర్నలిస్టులకు ఈ పురస్కారాల ప్రోత్సాహం ఎంతగానో ఉత్తేజాన్నిస్తుందని వృత్తి పట్ల మరింత నిబద్ధతను అంకిత భావాన్ని పాదుకొల్పడానికి దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. జర్నలిస్టు సంఘాలంటే పోరాటాలకు నిరసనలకు, సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమయ్యే మూస ధోరణికి పరిమితం కాకుండా జర్నలిస్టులను వృత్తిపరంగా ప్రోత్సాహించే వినూత్న కార్యక్రమానికి గత ఏడాది తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం శ్రీకారం చుట్టిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తరిస్తున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గత ఏడాది (2023) ఎంతో అద్భుతం గా అందరి సహకారంతో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు నగరంలో నిర్వహించామని మేడవరపు రంగనాయకులు తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తో కలిసి సంయుక్తంగా ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఎంతో విలువైన ఈ పురస్కారాలను పొందాలని అనుకునే జర్నలిస్టులు మీడియా రంగంలోని వివిధ విభాగాలలో తమరి అర్హతలు పరిశీలించుకుని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వచ్చిన దరఖాస్తులు స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టులుగా ప్రకటించి ఉగాది పండుగ సందర్భంగా ఎంపిక కాబడిన జర్నలిస్టులకు తెలుగు రాష్ట్రాల ప్రముఖుల చేతులమీదుగా పురస్కారాలు అందించబడతాయని తెలిపారు. దరఖాస్తు చేయువారు తమ దరఖాస్తు చేసుకున్న విభాగం పేరు తప్పనిసరిగా అప్లికేషన్ పై రాసి అన్ని వివరాలు జతచేస్తూ మార్చి 30 సాయంత్రం 7గంటలలోపు పంపేందుకు చివరితేదీగా తెలిపారు. ఇతర వివరాలకు www.tjss.co.in , Email: tjss6602022@gmail.com వాట్సప్ నెంబర్ 7036602022 లో సంప్రదించాలని అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అనంచిన్ని వెంకటేశ్వర రావు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్, కోశాధికారి కంచుకట్ల ప్రకాష్, ఉపాధ్యక్షులు మాలి కరుణాకర్, సహాయ కార్యదర్శులు బింగి సత్తయ్య,గిలకత్తుల శ్రీనివాస్,సభ్యులు పులిపలుకుల శివ కుమార్,చౌట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో మంచినీటి వసతి కల్పించిన సిపిఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సొంతింటి కల నెరవేర్చుకోవడం కోసం అబ్దుల్లాపూర్మెట్ రావినారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ భూదాన్ భూములు భూ పోరాటం కొనసాగిస్తున్న నిరుపేదలకు వేసవికాలం దృష్ట్యా మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిల ఆధ్వర్యంలో భూ పోరాట గడ్డపై కొబ్బరికాయ కొట్టి త్రాగునీటి వసతిని కల్పించి నిరుపేదలం దరికీ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మంచినీటి కోసం వచ్చిన నిరుపేద మహిళలకు బిందెలలో మంచినీరు నింపి స్వయంగా మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్,భూ పోరాట కమిటీ సభ్యులు,మహిళా సంఘం నాయకు రాలు, ప్రజా సంఘ నాయకులు,జనసేవ దళ్ కమాండర్స్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

ప్రధాని నరేంద్ర మోడీ జగిత్యాల బహిరంగ సభను విజయవంతం చేయండి

అంతర్గాం వంతెన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల పేరుతో అధికారంలో వచ్చిన 100రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, 100 రోజులు దాటినా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే 420 పార్టీ అని ఘాటుగా విమర్శించారు. 6 గ్యారెంటీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా, 2 లక్షల రుణ మాఫీ, మహిళలకు 2500 రూపాయలు, నిరుద్యోగులకు 4 వేల రూపాయల నిరుద్యగ భృతి ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. అమలుకు నోచుకోని దొంగ హామీలు ఇచ్చి, పేద ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సైతం 100 రోజుల్లో నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని, కేవలం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను కొని, క్యాంప్ రాజకీయాలు చేశారే తప్ప ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు మొదలు పెట్టలేదని ఆరోపించారు. మంచిర్యాల-అంతర్గాం మధ్య గోదావరి నదిపై గత ప్రభుత్వం వంతెన నిర్మిస్తామని 5 సంవత్సరాలు కాలయాపన చేసి, ఎన్నికల సమయంలో కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టాక, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కమిషన్ ల కోసం ఆ కాంట్రాక్ట్ ను రద్దు చేసి, వంతెన నిర్మాణం జరగకుండా స్థానిక ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారన్నారు.కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి, అభివృద్ధి పనులను చేపట్టడం లేదని విమర్శించారు. గోదావరినది పై వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో వచ్చేది బీజేపీ పార్టీ మాత్రమే అని,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరొకసారి బీజేపీ పార్టీ 400 పైగా సీట్లను గెలుస్తుందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో సైతం బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.మార్చి 18న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న బహిరంగ సభలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్ రావు,నాయకులు రెకందర్ వాణి, బోద్దున మల్లేష్, జోగుల శ్రీదేవి, పట్టి వెంకట కృష్ణ, వీరమాల్ల హరి గోపాల్, బొప్పు కిషన్, అమిరిషెట్టి రాజు, బోయిని హరికృష్ణ, రాకేష్ రేన్వా, రెడ్డిమల్ల అశోక్, కుర్రే చక్రి, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో భారీగా ఉద్యోగాల నోటిఫికేషన్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 327 పోస్టులను ఎక్స్ టర్నల్ అభ్యర్థులకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో, 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు గురువారం నోటిఫికేషన్ జారీ చేశామని సింగరేణి పర్సనల్,వెల్ఫేర్ అండ్ ఆర్సి జిఎం కే బసవయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎక్స్ టర్నల్ అభ్యర్థులకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో ఈ అండ్ ఎం మేనేజ్మెంట్ ట్రైనీ పోస్టులు 42, సిస్టమ్స్ మేనేజ్మెంట్ ట్రైనీ పోస్టులు 7, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటి) పోస్టులు 100, మెకానికల్ అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీ పోస్టులు 9, 10టెక్నికల్ అసిస్టెంట్ ఫోర్మన్ పోస్టులు 24, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 47, ఎలక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులు 98, మొత్తం 328 పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, ఈ పోస్టులు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 02/2024 లో ఉన్నాయని, ఏప్రిల్ 15 నుండి మే 5 వరకు వాటికి ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం ఏప్రిల్ 15 నుంచి సింగరేణి వెబ్సైట్ https://scclmines.com సందర్శించాలని సూచించారు. అదేవిధంగా అంతర్గత అభ్యర్థులకు ఇన్ టర్నల్ పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ పోస్టులు 22, అండర్ మేనేజర్ పోస్టులు 20, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు 6, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 360,జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ(జేఎంఈటి) పోస్టులు 100, మెకానికల్ అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీ పోస్టులు 10, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఫోర్మన్ పోస్టులు 25, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 123, ఎలక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులు 133, వెల్డర్ ట్రైనింగ్ పోస్టులు 14,మొత్తం 813 పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, ఈ పోస్టులకు మార్చి 20 నుండి మార్చి 30 వరకు వాటికి అంతర్గత అభ్యర్థులు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం మార్చి 20 నుంచి సింగరేణి వెబ్సైట్ https://scclmines.comసందర్శించాలన్నారు. సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్ బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) 327 పోస్టులకు, అంతర్గత అభ్యర్థుల కొరకు 813 పోస్టుల కొరకు నోటిఫికేషన్ జారీచేశామని, ఇవే కాక మార్చి 6,2024న అంతర్గత అభ్యర్థుల కొరకు 173 పోస్టుల భర్తీకై గత నెలలో సింగరేణిలో ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 22,2024 న ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం ఎక్స్ టర్నల్ అభ్యర్థులకు 600 పోస్టుల కొరకు నోటిఫికేషన్ ఇచ్చామని, సంస్థ లో ఖాళీ గా ఉన్న 1241 అంతర్గత(ఇంటర్నల్) పోస్టులను గాను ఇప్పటి వరకు 986 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేశామని, శుక్రవారం 60 ఈపి ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదేవిధముగా ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 200 పోస్టులను పదోన్నతి పద్ధతిలో అతి త్వరలో భర్తీ చేస్తామని వివరించారు. ఈ పోస్టులన్నీ వ్రాతపరీక్షా ఆధారముగా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని,అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో, మెసేజ్, ఫోన్ చేసి,ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా వెంటనే ఏసిబి, సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేయాలని సూచించారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరామ్, ఐఆర్ఎస్ పేర్కొన్నారని తెలిపారు.

భయాందోళనలకు గురి కాకుండా మంచి ఫలితాలు సాధించాలి

ఏరియా జిఎం ఏ మనోహర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయంలో భయాందోళనలకు గురికాకుండా ఉండి, మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. ఏరియాలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పై అవగాహన కల్పించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా, ఇప్పటివరకు చదివిన అంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, 100శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. మొదటి పబ్లిక్ పరీక్షలు కావడంతో సహజంగా విద్యార్థులలో ఒత్తిడి ఉంటుందని, దానిని అధిగమించినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు, పబ్లిక్ పరీక్షల విధానం ఒకేలా ఉంటుందని, ప్రీఫైనల్ పరీక్షల పై పూర్తి అవగాహన ఉంటే పబ్లిక్ పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది, ఒత్తిడి లేకుండా రాసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రూ.40 వేల పారితోషికాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 2022-23 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు సాధించిన రమ్యశ్రీ , పర్వీన్ అనే ఇరువురు విద్యార్థులకు 40 వేల రూపాయల పారితోషికాలు అందించబడినవి. బయ్యన తులశమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు నల్లమోతు కిషోర్ (ఎన్నారై) ఈ పారితోషక మొత్తాన్ని ఎన్నారై ఫౌండేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షుడు బయ్యన బాబురావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనపర్తి వెంకటేశ్వర్లు , పాఠశాల అధ్యాపక బృందం పాల్గొని పిల్లలకు ప్రేరణ కలిగించారు.

రైల్వే స్టేషన్లో పలు సమస్యలపై రైల్వే డిఆర్ఎంకు వినతి పత్రం అందించిన అఖిలపక్ష నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

నూతనంగా ఏర్పాటు చేసిన మూడవ రైల్వే లైన్ తనిఖీల్లో భాగంగా శుక్రవారం బోనకల్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైను ను బోనకల్ మండల అఖిలపక్ష నాయకులు కలసి పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మండల కేంద్రంలో రైల్వే ఫ్లైఓవర్ నిర్మించడం వలన ఇటు వైపు నివసిస్తున్న ప్రజలు ఖమ్మం బస్టాండ్ వైపుకు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందని కావున తమకు ముష్టికుంట్ల పాత రైల్వే గేట్ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారూ.మరియు బోనకల్ ప్రాంతం నుండి పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వేదాద్రి ముత్యాల దేవస్థానాలు నెమలి కృష్ణుడి దేవాలయం లకు దూర ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడి నుండి ప్రయాణం కొనసాగిస్తుంటారని, వ్యాపారస్తులు మరియు వైద్య,విద్య నిమిత్తం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన వారు శాతవాహన,ఇంటర్ సిటీ లాంటి ఎక్స్ప్రెస్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తమ స్టేషన్లో శాతవాహన ఇంటర్సిటీలను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో , సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావట్ల సత్యనారాయణ, సిపిఎం నాయకులు గుగులోతు పంతు, కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేశ్వర్లు,పర్సనబోయిన వీరభద్రం,ఆర్యవైశ్య సంఘ నాయకులు పల్లబోతుల గోపి,రంగా జనార్దన్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

షాహీద్ భగత్ సింగ్ విగ్రహాన్ని నెలకొల్పడం హర్షణీయం

వ్యవసాయ, సహకార శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు

ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ లో షాహీద్ భగత్ సింగ్ విగ్రహం ప్రారంభోత్సవ సందర్భంగా భగత్ సింగ్ నగర్ ఫేజ్-1, వసంత నగర్ కెపిహెచ్బి వద్ద సొసైటీ ఆఫీస్ సమీపంలో వ్యవసాయ, సహకార శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం తుమ్మల నాగేశ్వర్ రావు షాహిద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, షేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి ,గంధం రాజు, రాఘవేందర్, లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మధు గౌడ్ ,రమేష్, మల్లికార్జున్ యాదవ్, సతీష్ రెడ్డి, మధు , శివ చౌదరి , పుష్ప రెడ్డి, రజిత ,రేష్మ, వనజ ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

లచ్చగూడెంలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లచ్చగూడెం యందు పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా వివిధ కార్యక్రామాలతో పాటు 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలు జరుపుకొనుట జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ హుస్సేన్ , వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, గ్రామ పెద్దలు గోవింద రావు, అచ్చుతరావు, శ్రీ భగవాన్ సత్యసాయిట్రస్ట్ నిర్వహకులు ఆలస్యం నర్సింహారావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ , సీతారామిరెడ్డి, తారా బేగం, రాంబాబు, కరుణశ్రీ , మల్లిఖార్జున్ రావు, సురేష్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం , కిషన్ రావు , ఐ ఆర్ ఈ పి కృష్ణారావు , విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరెంటుపై గ్రామాలలో ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు..

మాజీ జెడ్పిటిసి కూరపాటి తిరిష

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చింతకాని మండలం మాజీ జెడ్పిటిసి కూరపాటి తిరిష హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో ఆరు సంక్షేమాలు పథకాల్లో అన్ని ప్రవేశపెడతామని మాట చెప్పి మాట ప్రకారం అన్ని ప్రవేశపెట్టిందని అన్నారు, మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కి గ్యాస్, 200 యూనిట్లు ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి విషయాలపై ఇప్పటికే ప్రారంభించారని ఈ సంక్షేమ పథకాల వల్ల గ్రామాల్లోని మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి నమ్మకంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతోనే అండగా ఉంటామని గ్రామాల్లోని మహిళలు చెబుతున్నారని ఆమె అన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు, గ్రామంలో ఎవరికైనా గృహ జ్యోతి సంబంధించి పథకాలు రానివారు చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు. గ్రామాల్లో అందరికీ ఆర్ గ్యారంటీల పథకాలు అందుతాయని అన్నారు. పథకాలు పై తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కోరారు.

సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, స్కేలు ,పెన్నులు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో పాతర్లపాడు హైస్కూల్ నందు పదవ తరగతి కామన్ పరీక్షలకు అవసరమగు పరీక్ష ప్యాడ్లు, స్కేలు ,పెన్నులు మరియు మెటీరియల్ ఉచితంగా సత్యసాయి సేవా సమితి వారు అందించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సత్యసాయి సేవ సమితి కన్వీనర్ ఆలస్యం నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. సమితి సభ్యులు సాయి సుధాకర్ లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, గ్రామస్తులు మండేపూడి రామారావు, కిలారి రంగయ్య, కోరుట్ల సత్యనారాయణ, పోనాటి శ్రీనివాస్ రావు, అమరనేని వెంకటేశ్వర్లు, వల్లం కొండ మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీసీ రోడ్డు శంకుస్థాపన

మండల పరిషత్ అధ్యక్షులు కోపూరి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల పరిషత్ నిధులతో తిమ్మినేనిపాలెం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన మండల పరిషత్ అధ్యక్షులు కోపూరి పూర్ణయ్య.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, పంచాయతి సెక్రటరీ రేణుక, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సంబంధిత శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పౌర సరఫరాల శాఖ, సివిల్ సప్లైస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలను తెలియ జేస్తూ, చట్ట పరిధిలో ఎలాంటి సేవలు పొందవచ్చు, వస్తు, సేవలలో మోసాలు ఎదురైనప్పుడు ఎవరికీ ఫిర్యాదు చేయాలి తదితర వివరాలతో వినియోగదారులను చైతన్యపరిచేందుకు వీలుగా ఆర్మూర్ మండల వినియోగదారుల సంఘం ముద్రిం చిన కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆవిష్కరి ంచారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఇటీవలే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ప్రతినిధులను సైతం రప్పించి వివిధ రకాల వస్తువుల నాణ్యత, వాటి ప్రమాణాల గుర్తింపు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగిందని గుర్తు చేశారు. వినియోగదారుడు తన హక్కులు, బాధ్యతలను తెలుసుకున్నప్పుడే నాణ్యమైన వస్తువు లు, సంతృప్తికర సేవలు పొందేందుకు ఆస్కారం ఉంటుంద న్నారు. ఒకవేళ ఏదైనా సందర్భంలో మోసాలకు గురైతే న్యాయం పొందేందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు దోహదపడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వినియోగదా రులకు వారి హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొ ందించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. నేటి రోజు ల్లో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నాణ్యమైన వస్తువులు, సేవలను గుర్తించేందుకు గల అవకాశాలను తెలియజేయాలన్నారు. కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా వినియోగించుకుంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని, అదే సమయంలో కృత్రిమ మేధ దుర్వినియోగమైతే దుష్పరిణామాలు కూడా తీవ్రస్థాయిలోనే ఉ ంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు తమ హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు సహకారం పొందేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎస్.ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శ నం, తూనికలు-కొలతల శాఖ అధికారి నిర్మల్ కుమార్, ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు ఎం. రాజేశ్వర్, గుజ్జ రాజేశ్వరి, రేషన్ డీలర్లు, వినోయోగదారుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వలస వచ్చే పశుపక్షాదుల జీవనశైలికి హానికరంగా ఉండరాదు

వైల్డ్ లైఫ్ ఎదుగుదలను సంరక్షిద్దాం

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలి

వన్య ప్రాణుల సంరక్షణ, పోషణ కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా జడ్జి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సహజసిద్ధమైన ప్రకృతిలో జంతువుల జీవనాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిపౌరునిపై ఉన్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ ఎన్విరాన్మెంటల్ వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది మంథని రాజేందర్ రెడ్డి, కార్యదర్శి క్యాతం సంతోష్, కోశాధికారి హితేన్ భీమాని, సభ్యులు దర్శన్ సింగ్ సోఖీ, కట్క శ్రీనివాస్ లతో కలిసి తన చాంబర్ లో "వన్యప్రాణుల సంరక్షణ, పోషణ" అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో జలాశయంలో తగ్గుదల వలన కృష్ణ జింకలు, ఫ్లెమింగ్ బర్డ్స్ లాంటి ఎన్నో అద్భుతమైన పశుపక్షాదులు, వన్యప్రాణులు కనబడే, వలసవచ్చే సమయంలో వాటి జీవనశైలికి హానికరంగా ఉండరాదని ఆమె అన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని శ్రీరామ్ సాగర్, పోచారం అభయారణ్యం, మంచిప్ప అటవీప్రాంతంతో పాటుగా ఇతర ప్రాంతాల్లో వన్యప్రాణులను వనంలో సురక్షితంగా ఉండే విదంగా స్థానిక ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తు ప్లాస్టిక్ ను ఎక్కడబడితే అక్కడ విసిరి వేయరాదని పేర్కొన్నారు. జంతు ప్రపంచమే జన జీవనానికి జీవవాయువుగా పనిచేస్తుందని జిల్లాజడ్జి తెలిపారు. పర్యావరణ, వన్యప్రాణుల ప్రేమికుల ప్రేరణతో, ప్రచారంతో అందరు జత కలిసి వైల్డ్ లైఫ్ ను మానవ సమాజంతో పాటు ఎదగనిద్దామని అన్నారు. నిజామాబాద్ ఎన్విరాన్ మెంట్ వైల్డ్ లైఫ్ సొసైటీని ఆదర్శంగా తీసుకుని పర్యావరణ, వన్యప్రాణుల రక్షణలో పాత్రులమవుదామని ఆమె తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి సంతోష్ మాట్లాడుతు నిజామాబాద్ ఉ మ్మడి జిల్లాలో ఉన్న ప్రకృతిహితులు పర్యావరణ, వైల్డ్ లైఫ్ సంరక్షణలో తోడ్పాటు అందించాలని అభ్యర్థించారు.

పార్లమెంట్ ఇంచార్జి గా నాగు నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి గా ఆంగోతు నాగు నాయక్ ను నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకం తో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతను సక్రమంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని తెలిపారు నా ఎన్నిక కు సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఏ ఐ సి సీ సెక్రటరీ రాహుల్ గాంధీ కి ప్రియాంక గాంధీ కి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పి సీ సి అద్యక్షులు రేవంత్ రెడ్డికి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియ జేశారు ఈ కార్య క్రమం లో తదితరులు పాల్గొన్నారు

వీధి దీపాలు వెలగడం లేదు సారు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె శు క్రవారం మండల కేంద్రంలోని వీధి దీపాలు వెలగక పొవ డంతో కారు చీకట్లో మగ్గుతున్నమని గ్రా మంలో పలువురు ఆవే దన వ్యక్తంచేశారు రాత్రి పూట ఇంటి చుట్టు ప్రక్కల పాము లు తేళ్ళు రావడం తో పలువురు బెంబేలెత్తి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడం తో గ్రామాల ప్రత్యేక అధికారి పాలనలో ప్రజల అవసరాలు గుర్తించి పరిష్కారం చేసే వారు కరువైనారని పలువురు చర్చించు కొంటున్నారు వీధులన్నీ చెత్త చెదారం తో పిచ్చి మొక్కలతో దర్శన మిస్తున్నయని అడిగే వారు లేరని గ్రామాల అభివృద్ధి కుంటు పడినట్లు కనిపిస్తున్నది సుమారు నెల రోజులు గా వీధి దీపాలు వేలగక పొవడం తో అధికారుల పాలనలో అంధకారం అలముకుందని అనోట ఈ నోట చర్చ జరుగుతున్నది మండలం లో 29 గ్రామాల తో పాటు అవాస గ్రామాలలో నీటి సమస్య తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను పలు గ్రామాల ప్రజలు వేడు కొంటున్నారు

గ్రామస్తుడు డి వెంకన్న వివరణ

సర్పంచ్ పదవి కాలం ముగియడం తో వీధి దీపాలు వెలగడం లేదని కనీస మౌలిక సమస్యలు పరిష్కారం చేయడం లేదని నీటి కొరత వీధులన్నీ అపరిశుభ్రత ఉన్నాయి పిచ్చి మొక్కలతో వీధులన్ని చెత్త చెదారం తో కొట్టుమిట్టాడుతున్నాయి వెంటనే అధికారులు స్పందించి పరిష్కారం చేయాలని కోరారు

మేర కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన కార్పొరేషన్లలో మొట్టమొదటిసారిగా మేర కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పట్టణ మేర సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ, గురువారం పట్టణంలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెల లకు ధన్యవాదాలు తెలుపుతూ, వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం పట్టణ అధ్యక్షులు రాయబారపు వెంకన్న, గౌరవ అధ్యక్షులు రాయ బారపు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రవీందర్, ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, నాయకులు గట్ల సారంగపాణి, సూర్యనారాయణ, రాయబారపు సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మండలంలోని వెంకటపూర్ గ్రామంలో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్త్రీలకు ఆరోగ్యం పట్ల పోషక విలువల పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఐసిడిఎస్ మందమర్రి సెక్టర్ సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ అభియాన్,ఇంటింటా పోషణ సంబరాలను నిర్వహిస్తుంద న్నారు.ఈ సందర్భంగా ఇంటింటా పోష్టికాహారం, టీకాలు, బాలింతలు, గర్భిణీలు, కిశోర బాలిక లకు వ్యాధి నిరోధక శక్తి పై అవగాహన కల్పించామన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పోషక విలువలు కలిగిన రాగులు సజ్జలు, జొన్నలు, కర్రలు, గోధుమలు మొదలైన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని, తద్వారా రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చనని వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పాలు, గుడ్డు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి, ఏడబ్ల్యూటి నస్పూర్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

జొన్నలగడ్డ లక్ష్మి నరసమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం పార్టీ శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత అత్త జొన్నలగడ్డ లక్ష్మీ నరసమ్మ(85) గురువారం రాత్రి 7 గంటల సమయంలో మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు ఆమె భౌతికాయం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, లక్ష్మీపురం సహకార సంఘం అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, ఐలూ రాష్ట్ర అధ్యక్షులు ఏడునూతల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచి మాదినేని నారాయణ, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఏడునూతల లక్ష్మణరావు, మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు, మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, చింతకాని మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే జబ్బర్, సిపిఎం సీనియర్ నాయకులు ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

తమ్మారపు సక్కుబాయిని పరామర్శించిన

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన తమ్మారపు సక్కుబాయి గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ. ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని ఇంటికి రావడంతో శుక్రవారం సక్కుబాయి ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, లు పరామర్శించి ఆమె ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.వారి వెంట సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ తుళ్లూరి రమేష్ వల్లంకొండ సురేష్, కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య , పసుపులేటి వెంకటి ,సిపిఎం సీనియర్ నాయకులు ఏసుపోగు బాబు తదితరులు ఉన్నారు.

మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రం నందు చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిం ది. ఆర్యవైశ్యుల్లో వెనుకబడిన వారికి బాసటగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపి మిఠాయిలు పంపడం జరిగింది .ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశు ్యలకు కార్పొరేషన్ కావాలని వివిధ రీతుల్లో ధర్నాలు నిరాహార దీక్షలు రాస్తారోకోలు చేయడం జరిగింది .ఈ యొక్క సమస్యని సహృదయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అర్థం చేసుకొని ఆర్యవైశు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:
పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో శుక్రవారం ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో కాన్షీరాం 87వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం నాయకులు, పాఠశాల విద్యార్థులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు వాసాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిదునూరి శంకర్, ఉపాధ్యక్షుడు కలువల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు దాసరి రాజన్రు, రేగుంట రాజన్న, నాయిని శంకర్, నాయకులు ఆసం కొమురయ్య, కాసీపేట సుధాకర్, వేల్పుల దుర్గాప్రసాద్, పులిపాక గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

3 నెలలు దాటిన పశువులకు టీకాలు వేయించుకోవాలి

పశువైద్య డాక్టర్లు కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

3 నెలలు దాటిన అన్నిపశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని,మాక్లూర్ మండల పశువైద్య డాక్టర్ లు కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్ అన్నారు. జాతీయ గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం మదన్ పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు.పశువైద్యడాక్టర్లు,వారి సిబ్బందితోకలిసి పాడిరైతుల దగ్గరకు వెళ్లి, ప్రభుత్వ ఉచితంగా అందిస్తున్న గాలికుంటూ నివారణ టీకాలపై అవగాహన కల్పించి, పశువులు, గాలికుంటు వ్యాధిన పడకుండా 3 నెలలు దాడిన పశువులకు వేయించాలని అన్నారు. గ్రామములో గల 585 పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు.కార్యక్రమములో పశువైద్యాడాక్టర్ ల తో పాటు మండల వ్యవసాయ అధికారిని,గ్రామ స్పెషల్ అధికారి పి పద్మ, స్థానిక ఎంపీటీసీ గోవురు ఒడ్డెన్న, పశువైద్య సిబ్బంది టి.వినిత వి ఎల్ ఓ,ఎం డి అహ్మద్ పాషా, గోపాలామిత్ర సుదీర్, ఆఫీస్ సబార్డెన్ట్ మహేశ్వరీ,శ్రీనివాస్, గంగాధర్,లక్ష్మి, పుష్ప, పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కనకదుర్గ ఆలయంలో కలిసాభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ కేంద్రంలో సంగమేశ్వర కాలనీలో ఉన్న శ్రీ కనకదుర్గ దేవాలయంలో శుక్రవారం వైభవంగా కలిశాభిషేకం చేశారు. ఆలయ ప్రతిష్ట జరిగి 21 రోజులు కావడంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నదాతగా అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకుడు శంకర్ గురుస్వామి నిలిచారు. అన్నదానంలో హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శేఖర్ పంతులు, సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ, వేద మంత్రాల ఉచ్చర్లతో కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు మామిళ్ల రాజు గురుస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షుడు అంబిలిపూర్ రాజు గురు స్వామి, కోశాధికారి బత్తిని విట్టల్, ఆలయ కమిటీ సభ్యులు పుట్టి సాయిలు, మంద గొల్ల బాగాయ, సంగీతం విజయ్ కుమార్, గైని మొగులయ్య, దావు గారి విటల్, తొడిమెల అంజన్న, మగిడి రాఘవేంద్ర, గుండ గంగాధర్ కట్టాల సంపత్ గౌడ్, పోల్కం చందు, గడ్డమీది శివకుమార్ గౌడ్, కొట్టం జగన్, ఆనంద పల్లి సాయి కిరణ్, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మతస్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేవెల్లి శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన రేవెల్లి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం శ్రీకాంత్ కు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి, తనకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్ రావు కి, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ వెంకటస్వామి లకు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డికి, టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, అదేవిధంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలు పేద, బడుగు బలహీన వర్గాలకు చేరేలా కృషి చేస్తానన్నారు.

బాన్సువాడ బారాస పట్టణ నూతన అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్

కార్యదర్శిగా నార్ల ఉదయ్ కుమార్ గుప్తల నియమకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి వర్యులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం బాన్సువాడ నియోజక వర్గం పార్టీ కార్యాలయంలో బారాస బాన్సువాడ పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బాన్సువాడ పట్టణ బారాస పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.బాన్సువాడ పట్టణ బారాస పార్టీ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్, బాన్సువాడ పట్టణ బారాస పార్టీ కార్యదర్శి గా నార్ల ఉదయ్ కుమార్ గుప్తలను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.మాపై నమ్మకంతో అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి వర్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి కి, బాన్సువాడ పట్టణ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు, తెలియజేశారు.బాన్సువాడ పట్టణ అభివృద్ధి కొరకు, బారాస పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి ,పాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి ,మాజి ప్యాక్స్ చైర్మన్ పిట్ల శ్రీధర్ ,మాజీ ఎంపీపీ ఏజస్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురు వినయ్ ,మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ ,షాధిఖన చైర్మన్ వాహబ్ ,వైస్ చైర్మన్ జుబేర్ ,కోఆప్షన్ బాబా ,సీనియర్ నాయకులు ముఖ్దుం ,మున్సిపల్ కౌన్సిలర్లు బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిదులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఏఐటీయూసి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏఐటియుసి ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తుందని ఏఐటీయూసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, ఎస్సీడబ్ల్యూయు సివిల్ విభాగం ఫిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఏరియా సివిల్ విభాగం కాంట్రాక్ట్ కార్మికులను కలిసి, వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను యజమాన్యం దృష్టికి తీసుకుపోయి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీల ఏకగ్రీవ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని పులికుచ్చుతాండా, జే కె తండా, కొయ్యగుట్ట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను , సమన్వయ కమిటీలను బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి సూచనలతో శుక్రవారం బాన్సువాడ మండల కన్వీనర్ కిషోర్ యాదవ్ సభ్యులు మండల అధ్యక్షులు మంత్రి గణేష్ ఇబ్రహీంపేట ఎంపీటీసీ హనుమాన్లు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , రూప్ సింగ్ , హనుమాజీపేట మాజీ సర్పంచ్ సుభాష్ , వెంకట్ రెడ్డి , నబి , రతన్ , అంబర్ సింగ్ లఆధ్వర్యంలో నూతన పులికొచ్చుతాండా అధ్యక్షులుగా సంతోష్ ని, జే కె తాండ అధ్యక్షులుగా భాస్కర్ ని, కోయగుట్ట అధ్యక్షులుగా అంబర్ సింగ్ ని గ్రామ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోతీలాల్,సమియొద్దిన్,నగేష్, సాయిలు, తారు, ఫకీర, తదితరులు, పాల్గొన్నారు.

పోలీస్ క్రీడల్లో కానిస్టేబుల్ ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

కామారెడ్డి జిల్లా స్థాయిలో జరిగిన పోలీస్ క్రీడల్లో కానిస్టేబుల్ ప్రతిభ కనబరిచారు. భిక్కనూ రులోని కాచాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ మురళి జిల్లా ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కామారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించగా అందులో కృష్ణ మురళి పాల్గొని ప్రతిభ కనబరిచారు. క్రీడల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సిఈఆర్ క్లబ్ నందు మార్చి 17న హైదరాబాద్ కు చెందిన మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ విశ్వనాథ్ మహర్షి ఆధ్వర్యంలో నిర్వహించు ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఏరియా యజమాన్యం శుక్రవారం ప్రకటనలో సూచించింది. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో మార్చి 17న ఉదయం పదిగంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, శిబిరానికి గతంలో హాజరైన వారు, కొత్తగా వైద్యం కొరకు వచ్చేవారు హాజరై, అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

నిధులు మంజూరు పట్ల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.25 కోట్లు మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ గాల్ రెడ్డి, మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి రాజంపేట మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సుదర్శన్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేత్రపర్వంగా తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు..

రెండవ రోజు పెద్ద శేష వాహనంపై స్వామి వారు మాడవీధుల్లో ఊరేగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న బాన్సువాడ నియోజక వర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయంలో శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. గురువారం అంకురార్పణ పూజ నిర్వహించి బ్రహ్మోత్సవ వేడుకలను ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, ఆయన సోదరులు పోచారం శంభు రెడ్డి దంపతులు ప్రారంభించారు. రెండవ రోజు శ్రీవారి ఆలయంలో పూర్ణాహుతి అనంతరం స్వామి వారు పెద్ద శేష వాహనంపై మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పెద్ద శేష వాహనం భుజం మీద వేసుకొని మాడవీధుల్లో స్వామివారిని ఊరేగింపు చేశారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తజనం ఓం నమో వెంకటేశాయ... గోవిందా.. గోవిందా.. అనే భక్తుల నామస్మరణ వద్ద శ్రీవారు పెద్ద శేష వాహనంపై మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, పెద్ద ఎత్తున భక్తులు, భజనలు, కీర్తనలు చేస్తూ ముందుకు కదులుతుండగా శ్రీవారి పెద్ద శేష భవనంపై కూర్చున్న శ్రీవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూ ముందుకు కదిలారు. పెద్ద శేష వాహనంపై మాడవీధులు పయనిస్తున్న ఆ శ్రీనివాసుని దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గోవిందా.. గోవిందా... అంటూ ఆ స్వామి వారిని చూసి పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, మాతాస్వాములు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

నెమలి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం నియామకం....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలం నెమలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షుడు నందు పటేల్ తెలిపారు. అధ్యక్షుడిగా బాలరాజ్ ఉపాధ్యక్షుడిగా బొమ్మల మొగులయ్య, బేకరీ ఈశ్వర్ లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరిగే సాయిలు, పూ ప్పల శంకర్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ నాయక్, సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు,

అప్పల బాధతో యువకుడు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన శెకెల్లి రజనీకాంత్ (28)అప్పుల బాధ భరించలేక శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు డ్రైవింగ్ చేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. బార్య సౌమ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

బారాస బాన్సువాడ పట్టణ నూతన అధ్యక్ష, కార్యదర్శులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బారాస పార్టీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బారాస పార్టీ బాన్సువాడ పట్టణ నూతన అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ , కార్యదర్శి నార్ల ఉదయ్ కుమార్ గుప్త,బాన్సువాడ పట్టణ బారాస పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఎంపిక అయిన తరువాత పోచారం భాస్కర్ రెడ్డి ని బాన్సువాడలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ బారాస పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి ఉదయ్ లకు,నూతనంగా నియమితులైన పట్టణ 3వ వార్డు బారాస పార్టీ నూతన అధ్యక్షులు ఆఫ్రోజ్,4 వ వార్డు బారాస పార్టీ అధ్యక్షులు అమర్ చావుస్ కి పోచారం భాస్కర్ రెడ్డి అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బారాస ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూరు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గజవాడ నాగరాజు కుటుంబాన్ని శుక్రవారం కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. ఇటీవల గజవాడ నాగరాజు తల్లి నాగలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయనతో పాటు రామేశ్వరపల్లి విండో చైర్మన్ నాగార్తి భూరెడ్డి, సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి, దోమకొండ మాజీ జెడ్పిటిసి గంధ్ర మధుసూదన్ రావు, మంగలి బసవయ్య, టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంబల్ల మల్లేశం, పైతరి స్వామి, జిల్లెల్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 50 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 5,55,800 చెక్కులను మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులు చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో స్పందించిన సంతోష్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ మానవత ద్రుత్పకంతో స్పందించి ముందుకు వచ్చి కాచాపూర్ గ్రామానికి చెందిన సంతోష్ ఆదుకున్నాడు. వివరాల్లోకెళ్తే భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి విజయ కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆమెకు దగ్గరుండి కామారెడ్డి నుండి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి జాయిన్ చేశారు. సేవాదృక్పకంతో ఆపదలో ఆదుకున్న సంతోష్ కు కాచాపూర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ఇది బిజెపి, కాంగ్రెస్‌ల కుట్ర

నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

కవిత అరెస్టు అక్రమం,అప్రజాస్వామికం,అనైతికం

ఆమె అరెస్టును రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటాం

అంతా ప్రణాళిక ప్రకారమే రాజకీయ దురుద్దేశంతోనే కవితను అరెస్టు చేశారు

ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్

అరెస్టులు, వేధింపులు, కుట్రలు మాకు కొత్త కాదు

కవితను అరెస్టు చేస్తారని గతంలో బిజెపి నేతలు చెప్పారు

బిఆర్ఎస్ అగ్రనాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎంఎల్‌సి కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. కవిత అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బిజెపి, కాంగ్రెస్ కలిపి కుట్ర చేసి అరెస్ట్ చేశాయని, దీనిపై రాజకీయంగా, న్యాయ పరంగా పోరాడటానికి సిద్ధమని తెలిపింది. ఎంఎల్‌సి కవిత అరెస్టు నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రి, ఎంఎల్ఎ హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎంఎల్‌సి కవిత అరెస్టు అక్రమం,అప్రజాస్వామికం,అనైతికమని వ్యాఖ్యానించారు. శని, ఆదివారాలు కోర్టుకు సెలవులు అని కక్షతో కావాలనే శుక్రవారం రోజు కవితను పథకం ప్రకారం అరెస్ట్ చేశారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత అరెస్టును తీవ్రంగా హరీశ్‌రావు ఖండిస్తుంచారు. కవిత అరెస్టును రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం అరెస్టు చేయడం రాజకీయ కుట్రే అని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి, కాంగ్రెస్ రాష్ట్రంలో కలిసి కుట్ర చేశాయని అన్నారు. ఈ నెల 19వ తేదీన సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఈడీకి అంత తొందర ఎందుకు అని ప్రశ్నించారు. మహిళలను ఇడి అరెస్టు చేయొచ్చా..? చేయొద్దా..? అనే అంశం కోర్టులో ఉందని, మమతా బెనర్జీ కుటుంబ సభ్యురాలి పైన, నలిని చిదంబరం పైన, కవితపైన ఈ అన్ని కేసులు కలిపి సుప్రీంకోర్టు విచారిస్తున్నదని తెలిపారు. ఒకవైపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంటే, మూడు రోజుల ముందే అరెస్టు చేయడం అంటే, పార్లమెంట్ ఎన్నికల్లో మమ్మల్ని దెబ్బతీసే కుట్ర అని అర్థమవుతున్నదని అన్నారు. బిజెపి రాజకీయంగా కక్ష సాధింపులకు దిగుతోంది. బిఆర్ఎస్‌పై బిజెపి రాజకీయంగా కక్ష సాధింపులకు దిగుతోందని హరీశ్‌రావు విమర్శించారు. కవిత అరెస్టుకు నిరసనగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మనోధైర్యం దెబ్బతీయాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి రాజకీయ కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. తమను ఏ రకంగానైనా డీమోరలైజ్ చేసి ఏ విధంగానైనా పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందాలని బిజెపి, కాంగ్రెస్ కలిసి ఈ రాష్ట్రంలో కుట్రపన్నుతున్నాయని అన్నారు. ఇడి అధికారులు కవితను అరెస్టు చేస్తారని గత సంవత్సరన్నర కాలంగా బిజెపి నాయకులు, బిజెపి కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు పలుమార్లు ప్రకటనలు చేశారని గుర్తు చేశారు.

శనివారం పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ వస్తుందని ఇప్పటికే ఈసీ ప్రకటన కూడా ఇచ్చిందని, శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిసి శుక్రవారం కవితను అరెస్టు చేయడం అంటే ఇది తమ పార్టీని, కెసిఆర్‌ను డీమోరలైజ్ చేసే ఒక ప్రయత్నమే అని ఆరోపించారు. బిజెపి కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అంతా ప్రణాళిక ప్రకారమే రాజకీయ దురుద్దేశంతోనే కవితను అరెస్టు చేశారని అన్నారు. ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని, ప్రత్యేక రాష్ట్రం కోసం 14 ఏళ్లు పోరాటం చేశామని అన్నారు. అరెస్టులు, వేధింపులు, కుట్రలు తమకు కొత్తేమి కాదని, ఇలాంటిని ఎన్నో ఛేదించి తెలంగాణ రాష్ట్రం సాధించామని చెప్పారు.

కవిత అక్రమ అరెస్టుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా కవితను అరెస్టు చేశారని హరీశ్ రావు అన్నారు. కవిత అక్రమ అరెస్టుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. కవితపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఇడికి సుప్రీంకోర్టు చెప్పిందని తెలిపారు. శనివారం ఎన్నికల షెడ్యూల్ వస్తుందనగా రాజకీయ దురుద్దేశంతోనే శుక్రవారం కవితను అరెస్ట్ చేశారని అన్నారు. బిజెపి పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల కుమ్మక్కు కవిత అరెస్టుతో అర్థం అయ్యిందని చెప్పారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటమి తప్పదని అన్నారు. ఇడి ముందు సెర్చ్ అని, ఆ తర్వాత అరెస్టు అన్నారని పేర్కొన్నారు. ముందే ఫ్లైట్ టిక్కెట్స్ బుక్ చేసుకుని పథకం ప్రకారమే కవితను అరెస్ట్ చేశారని చెప్పారు.

మహనీయుల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్షిరాం 90వ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మహనీయుల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మాన్యవార్ కాన్షిరం 90 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ ఇంచార్జి అయ్యల సంతోష్ మాట్లాడుతూ మాన్యవార్ కాన్షిరం నిమ్న వర్గాలను రాజకీయంగా చైతన్యం చేసి రాజకీయ ప్రభంజనం సృష్టించారు.కులాన్ని కలంతో జయించాలని రాజకీయంగా నిమ్న వర్గాల ప్రజలు చైతన్యం అయినప్పుడే రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. నేటి యువత, నాయకులు మాన్యవార్ కాన్షిరం ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి దోనకంటి పాండురంగం,క్యాకయ్య,మోచి గణేష్,దర్శనం పర్వయ్య, సాయి రెడ్డి,వస్సి, సాయి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొత్త బాద్ ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రూరల్ సీఐ మున్నూరు కృష్ణ శుక్రవారం హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లు జీవితంలో ఇలా ఎదగాలి అనే అంశంపై భవిష్యత్తు ప్రణాళిక గురించి చాలా చక్కగా వివరించారు. సమాజంలో ఎలా ఎదగాలి, భవిష్యత్తులో ఒక పౌరుడిగా ఎలా తీర్చిదిద్దబడాలి, అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫకీరయ్య, ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు, విద్యార్థిని, తదితరులు, పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారుల మండల ప్రధాన సలహాదారులుగా పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మలిదశ ఉద్యమకారులమండల అధ్యక్షులు మాసాని చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతనజరిగిన సమావే శంలో మలిదశఉద్యమకారుల మండల ప్రధానసలహాదారుగాఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అప్పటి తెరాసజిల్లా అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ఎమ్మెల్యే తోఅనేక ఉద్యమాలలో కీలకపాత్ర వహించి, స్వరాష్ట్రం కోసం పోరాడడం చేశానన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో తన వంతు పాత్ర ఉందని పేర్కొన్నారు. ఉద్యమకారులందరూ సమాజ శ్రేయస్సు కోసమే పాటు పడతారని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో మండల పార్టీ ఉపాధ్యక్షులుగా,విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా, విద్యా ర్థుల సమస్యలపై కూడా పోరాటం చేశానని పేర్కొన్నారు. ఉద్యమసమయంలో తనపై కూడా కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ సమయంలో రాస్తారోకోలు,రైలు రోకోలు, ధర్నాలు,మిలీనియం మార్చిలోప్రాణాలకు తెగించి పోరాడిన మమ్ముల్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు .నా యొక్క ఉద్యమ పోరాట సమ యంలో పాల్గొన్న ఫైల్ ను సీఎం క్యాంపు కార్యాలయానికి పంపించడం జరిగింది. నా యొక్క నియమకానికి సహకరించిన మలిదశ ఉద్యమకారుల మండలఅధ్యక్షులు మాసానిచంద్రశేఖర్ రెడ్డి అన్నకి,మాధవ్ అన్నకి, ఉడత గంగాధర్ కి ,చందు, కలవ శ్యామ్ అన్నకి, సాయిబాబా,కృష్ణ కి ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

బోధన్ నూతన ఆర్డీవోగా అంబాదాస్ రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నూతన ఆర్డీవో గా అంబాదాస్ రాజేశ్వర్ గురువారం సాయంత్రం పదవి భాద్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఆర్డీవో శీలం దత్తు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో మెదక్ డివిజన్ లో విధులు నిర్వహించిన అంబాదాస్ రాజేశ్వర్ బోధన్ ఆర్డీవో గా భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ బోధన్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. వివిధ శాఖల అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణాను అరికడతామన్నారు. ప్రధానంగా ఎన్నికల నిర్వహణపై దృష్టి సారిస్తామని తెలిపారు. బోధన్ డివిజన్ లోని ధరణి, వివిధ భూముల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు పట్ల సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాష్ట్ర ప్రభుత్వం కమ్మ సామాజిక కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో కమ్మ సంఘం నాయకులు బోధన్ లో సంబరాలు నిర్వహించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బోధన్ డివిజన్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలుపుతూ బాణా సాంచా కాల్చి సంబరాలు నిర్వహించి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం ప్రతినిధులు మాట్లాడారు. కమ్మ కులస్థులను ఆర్థికంగా తోడ్పాటును అందించేందుకు కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి వర్గ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షుడు శివన్నారాయణ, ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ చౌదరి, గాంధీ, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బాలగంగాధర్, హరిబాబు, భాస్కర్, హనుమంతరావు, శ్రీనివాస్, రమేష్, రామాంజనేయ చౌదరి, సురేష్, కమ్మ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి మండలి సమావేశంలో కురమ సంఘం కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల బోధన్ నియోజకవర్గ కురమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం బోధన్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కురమ కార్పోరేషన్ కు కృషి చేసిన మంత్రి మండలికి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కురమ సంఘం నాయకులు దేవరావు, వీరయ్య, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

పి.డి.ఎస్.యూ, పి. వై.ఎల్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సభలను ఈ నెల 15 నుంచి 30 వరకు జరపాలని పి.డి.ఎస్.యూ, పి. వై.ఎల్ నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నీలం రామచంద్రయ్య భవన్ ముందర భగత్ సింగ్ వర్ధంతి సభల పోస్టర్ల ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నేడు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని, దేశంలో నిరుద్యోగ పెరిగిపోయిందని, మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఉద్యోగాలు భర్తీ చేయటం లేదని, ప్రశ్నించే గొంతులపై ఉప చట్టాలను ప్రయోగిస్తూన్నారని అన్నారు. అంతేకాకుండా ఎన్నికల నేపథ్యంలో నేడు సి ఏ ఏ తీసుకువచ్చారని, కావున మోడీ మతోన్మాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని ఈనెల 15 నుంచి 30 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, భాస్కర్, ప్రిన్స్, దేవిక, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

స్కీములు ప్రకటించే ముందు ఎవరికి నష్టం కలుగుతుంది అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

ఆటో డ్రైవర్ స్వామి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ అర్బన్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా కెనాల్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ స్వామి, భార్య దేవా లక్ష్మి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, దానికి మేము వ్యతిరేకం కాదని, మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించే ముందు ఎవరికి నష్టం జరుగుతుంది అనే ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. ఆలోచన చేయకపోవడం వల్లే ఈరోజు ఆటో డ్రైవర్ దంపతులు వారి కుటుంబ పోషణ భారమై ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం వల్ల వారి కుమారుడు అనాథగా మిగిలాడన్నారు. రాష్ట్రంలో రోజుకు ఒకచోట ఆటోడ్రైవర్ ఆత్మహత్యలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆటో డ్రైవర్ స్వామి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 15 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లకు రూ. 10 నుంచి 15 వేల నగదు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉచిత బస్ స్కీం తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. అదే విధంగా స్వామి, భార్య దేవా లక్ష్మి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వాగులో యువకుని మృతదేహం లభ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని చిన్న మావంది, పెగడాపల్లి గ్రామాల మధ్యలో గల పసుపు వాగులో యువకుని మృతదేహం లభ్యమైనట్లు బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ పేర్కొన్నారు. మృతుడు చిన్న మావంది గ్రామానికి చెందిన మేకల మల్లేష్(22)గా గుర్తించినట్లు తెలిపారు. శుక్రవారం వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియరాలేదన్నారు. కేసు నమోదు చేసుకుని తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగ్ నాథ్ తెలిపారు.

విలేకరినంటూ ఎంపీడీఓ కార్యాలయంలో వీరరంగం

తాగిన మైకంలో సెక్రెటరీపై దాడి...పోలీస్ స్టేషన్లో పిర్యాదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తాగిన మత్తులో ఉన్న ఓవ్యక్తి తాను విలేకరినంటూ ఎడపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో వీరరంగం సృష్టించాడు.తాగిన మైకంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ పై ధూర్భాష లాడుతూ దాడికి పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. అంబం (వై) గ్రామానికి చెందిన సరఫ్ పవన్ కుమార్ తన ఇంటి ముందు స్తంబానికి వీధి దీపం పెట్టాలని శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చాడు. ఈక్రమంలో ఆ గ్రామానికి చెందిన సెక్రెటరీ శ్రీనివాస్ ఎంపీడీఓ గోపాల కృష్ణతో మాట్లాడుతూ... ఉండగా విలేకరిగా చలామణి అవుతున్న తాగిన మైకంలో సరఫ్ పవన్ కుమార్ ఎంపీడీఓ ముందే దుర్భాషలాడుతూ సెక్రెటరీ పై కుర్చీతో కొట్టి దాడికి పాల్పడ్డాడు.వెంటనే తేరుకున్న ఎంపీడీఓ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు తాగిన మత్తులో ఉన్న సరాఫ్ పవన్ కుమార్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. సెక్రెటరీ పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. గాయాలపాలైన సెక్రెటరీని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ గోపాల కృష్ణ మాట్లాడుతూ... అంబం గ్రామానికి చెందిన సరాఫ్ పవన్ కుమార్ అనే వ్యక్తి ఉదయం తమ సెక్రెటరీని వీధి దీపం కోసం అడగగా రెండు రోజుల్లో పెట్టిస్తామని చెప్పాడ ని తెలిపారు. అయితే మధ్యాహ్నం ఎంపీడీఓ కార్యాలయం లో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ తో తాను చర్చిస్తూ ఉండగా సరాఫ్ పవన్ కుమార్ తాగిన మైకంలో ఎంపీడీఓ కార్యాల యానికి వచ్చాడని తన ముందే దుర్భాషలాడుతూ తమ సిబ్బందైన సెక్రెటరీ శ్రీనివాస్ పై కుర్చీ తో దాడికి పాల్పడ్డాడన్నారు. గతంలో సైతం పవన్ పై క్రిమినల్ చరిత్ర ఉందని,అతనిపై కేసులున్నాయని పలువురు పేర్కొన్నారు.

ప్రతి జర్నలిస్టు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీనియర్ జర్నలిస్ట్ వెంకట్ ను పరామర్శించిన నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సంజీవ్, టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వెంకట్ రామకోటి అనారోగ్యానికి గురికావడంతో ఒక కాలును తీసివేశారు. విషయం తెలియడంతో టీయుడబ్ల్యుజె - ఐజెయు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎడ్ల సంజీవ్, టి. అరవింద్ బాలాజీలు హైదరాబాద్ లో శుక్రవారం ఆయనను పరామర్శించారు. గత 25 ఏళ్లుగా ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా లో జర్నలిస్టుగా పని చేసిన వెంకట్ రామ్ కోటి ఇటీవల షుగర్ వ్యాధి బారిన పడి ఆసుపత్రిలో చేరారు. అనారోగ్యంతో అపోలో హాస్పిటల్, కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందారు. షుగర్ వ్యాధి పెరగడంతో పాటు కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో మూడు దఫాలుగా పూర్తిగా కుడి కాలు తీసివేశారు. ఇటీవల నెల రోజుల క్రితం ఆసుపత్రిలో వైద్యులు కాలు తీసేశారు. ప్రస్తుతం హైదరాబాదులోని బోరబండ దగ్గర ఉన్న గాయత్రినగర్ లో అద్దె ఇంట్లో ఉంటున్నారు. వెంకట్ ఉపాధి కోసం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తూ, మరోవైపు రిపోర్టింగ్ చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ ఆలయ ట్రస్టుకు సంబందించిన గృహంలో అద్దెకు ఉన్నారు. విధి వంచించి స%శీ%వత్సరమున్నర క్రితం ఆయన సతీమణి శ్రీదేవి సైతం ఆనారోగ్యంతో అకాల మరణం పొందారు. ఆమె చికిత్స నిమిత్తం ఉన్న ఆస్తులు ఇల్లు, పోలం అమ్ముకొని చికిత్స చేయించిన ఫలితం లేకుండా పోయింది. రెండేళ్ళ కాలంలోనే వెంకట్ సైతం షుగర్ వ్యాధితో ఒక కాలును తీసివేయడం విచారకరం. వెంకట్ కుమారుడు ప్రస్తుతం అన్నితానై తండ్రిని పోషించుకుంటున్నారు. సీనియర్ జర్నలిస్టు అయిన వెంకట రామకోటికి కుడికాలు వైద్యులు తీసేసిన విషయం తెలుసుకున్న టియుడబ్ల్యుజే - ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ లు శుక్రవారం వెంకట్ ను పరామర్శించారు. మంచి నైపుణ్యత గల జర్నలిస్ట్ అయిన వెంకట్ కి కుడికాలు వైద్యులు తొలగించడం, ఇటీవల వెంకట్ భార్య రామకోటి శ్రీదేవి అనారోగ్యంతో అకాల మరణం చెందడం బాధాకరమని, తోటి జర్నలిస్టుకు ఆర్థిక ఇబ్బందులతో పాటు ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం విషాదకరమని అన్నారు. వెంకట్ కి నిజామాబాద్ జిల్లా జర్నలిస్ట్ సంఘం తరపు నుంచి ఆయనకు కావలసిన మందుల ఖర్చుల గురించి జర్నలిస్టు సంఘం నిధుల నుంచి గాని ఇతరత్రా సహాయం గాని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగావెంకట్ కి ధైర్యాన్ని చెప్పామని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టు ఆరోగ్యం పట్ల, వచ్చిన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. ఉద్యోగ నిర్వహణతో పాటు సమాజం పట్ల ఎంత బాధ్యతగా ఉన్న అంతకు మించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి పని చేయాలని జర్నలిస్టులను కోరారు. త్వరలో జర్నలిస్టుల సంక్షేమం, అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునేందుకు యూనియన్ తరుపున ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తామని, అందుకు జిల్లాలోని ప్రతి జర్నలిస్టు సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంజీవయ్య, అరవింద్ బాలాజీ కోరారు.

ఆనందోత్సాహల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అప్పటి గురువులకు ఘన సన్మానాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నవీపేట్ మండలంలోని నాగేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013 - 14 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. గత పది సంవత్సరాల క్రితం తమకు పాఠములు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సత్కరించారు. వారు గురువుల సమక్షంలో ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులు ప్రస్తుతం జీవితంలో స్థిర పడినందుకు సంతోషిస్తున్నామని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇంతటి గొప్ప కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించి సన్మానించడం చాలా సంతోషం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దశరథ్, రాజేశ్వర్, సాయి, కిరణ్ చంద్, మమత, సవిత, గంగమణి లతో పాటు ఆ విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులందరూ పాల్గొన్నారు. అదేవిధంగా అప్పట్లో వారికి బోధించిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, నాగరాణి, రజిని, కే. సుజాత, జి. ఆర్. సుజాత, ఉష, స్వప్న, వాణిశ్రీ, సుమతి, సాబేర్అలీ, భూమయ్య, గోపాల్, అనిల్ , గంగాధర్, సురేందర్ లతో పాటు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గంగారాం, గ్రామ ప్రముఖులు మహిపాల్, శ్రీకాంత్ రెడ్డి, వి. సాయిలు పాల్గొన్నారు.

డీఎస్పీ ద్వారా కాన్షీరామ్ కలలు సాకారం చేస్తాం

పార్టీ జిల్లా అధ్యక్షుడు సుమన్ మహారాజ్

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో మాన్యవర్ కాన్షిరాం కలలు సాకారం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుమన్ మహారాజ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డి.ఎస్.పి రాజకీయ మార్గదాత మాన్యవార్ కాన్షీరాం 90వ జయంతి వేడు కలు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హాజరైన డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సుమన్ మహారాజు.. మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో బహుజన వర్గాలకు అధికారం అందించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సమ సమాజ స్థాపణకై అతని వారసులుగా కాన్షీరాం ప్రయాణం మొదలుపెట్టి దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారన్నారు. కాన్షీరాం వారసులుగా రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో ధర్మ సమాజ పార్టీ ద్వారా మళ్లీ కాన్షిరాం కలలు సాకారం కాబోతున్నాయని డిఎస్పి లోకి బీసీ, ఎస్సీ, ఎస్టీ అగ్రకుల ప్రజాస్వామ్య వాదులు అందరూ రావాలని ఆహ్వానిస్తున్నమన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, స్వామి, గణేష్ సార్, మేఘరాజ్, రాజేంద్రప్రసాద్, వివిధ మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా పోలీసులకు, ప్రధానోపాధ్యాయురాళ్లకు, పిఈటి లకు శుక్రవారం సాయంత్రం బోధన్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు. బోధన్ కోర్టులో ఈనెల మూడున జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పాఠశాలల నుండి 11,000 మంది విద్యార్థినిలు పాల్గొని ఇండియా బుక్ ఆఫ్ రికార్డు వచ్చినందుకు కృషిచేసిన ప్రిన్సిపాల్స్ కు, పోలీస్ మహిళా సిబ్బంది, ఏఎన్ఎంలను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఐదవ అదనపు జిల్లా న్యాయ మూర్తి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివ సాయి లు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిత్రాల రాణి, కోర్టు సూపరిండెంట్ లు, ప్రకాష్, బోధన్ న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, గణేష్, తులసి, న్యాయశాఖ మహిళా ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-03-2024

విద్యార్థులను మోసం చేస్తున్న అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్

అనుమతులు లేని పేర్లతో అడ్మిషన్లు చేసి విద్యార్థులను మోసం చేస్తే పిడిఎస్యు ఊరుకోదు

పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత పది నెలలుగా విద్యార్థులను అక్షరా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మోసం చేశారని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ అద్వర్యంలో నిజామబాద్ నగరంలో అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బ్యానర్స్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ గత పది నెలలుగా ఏటువంటి అనుమతులు లేకుండా అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పేరుతో విద్యార్థుల నుంచి అడ్మిషన్ తీసుకొని బోనాఫైడ్స్ మాత్రం సెయింట్ థెరిస్సా స్కూల్ పేరు మీద ఇస్తున్నారని, కార్పొరేట్ హైస్కూల్ అనే పేరుతో లక్షల రూపాయలు విద్యార్థులు ఉండి వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆరోపించారు. ఫీజులు కట్టని వారిని మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, గత రెండు నెలలుగా స్కూలుకు సంబంధించిన పలు విషయాలు సంబంధిత ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అనుమతులు లేని వివిధ పేర్లతో అడ్మిషన్లు తీసుకొని విద్యార్థులను మోసం చేస్తే పి.డి.ఎస్. యూ విద్యార్థి సంఘం ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యూ నాయకులు ప్రిన్స్, దేవిక, మనోజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మొరం తవ్వకాలపై మెరుపుదాడి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కొత్తపల్లి గ్రామశివారులో గల చెరువులో, అక్రమంరం తవ్వకాలపై, టాస్క్ఫోర్ అధికారి ఎసిపి విష్ణుమూర్తి, తన సిబ్బందితో కలిసి,నమ్మదగిన సమాచారమేరకు మెరుపుదాడి నిర్వహించారు. 7 ట్రాక్టర్లను ఒక జేసిపిని స్వాధీనపరుచుకొని అక్రమదరుల పై,కేసు నమోదు చేసి, తదుపరి చర్యలనిమిత్తం మాక్లూర్ పోలీస్ఎ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నర్సయ్య కు అప్పజేప్పటం జరిగింది. కార్యక్రమములో టాస్క్ ఫోర్స్ అధికారి విష్ణుమూర్తితోపాటు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు

(మొదటి పేజీ తరువాయి)..

ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండుగ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంఐఎం నేతలు అసుదుద్దీన్ ఓవైసి సహా పలువురు ముస్లిం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

టీవీఎస్ ఎక్సెల్ ఢీకొట్టిన కారు భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది

తుంగతుర్తి మండల పరిధిలోని బండ రామారావు స్టేజి వద్ద శుక్రవారం ఉదయం 12 గంటల సమయంలో తుంగతుర్తి నుండి ద్విచక్ర వాహనదారులు భార్యాభర్తలు పసునూరుకు వెళుతున్నారు, మార్గమధ్యంలో అటు నుండి నాగారం నుండి వస్తున్న కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనదారునికి గుద్దగా ఆ వాహనంపై ఉన్న భార్యాభర్తలు ఇద్దరు తలకు బలమైన గాయాలు కాలుకు తగలడం వల్ల రక్తస్రావంలో ఉండడంతో వారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వీరిద్దరూ నాగారం మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన గుమ్మిడేల్లి జనార్ధన్ రిటైర్డ్ టీచర్ తుంగతుర్తి నుండి పసునూరుకు పోతున్న క్రమంలో ద్విచక్ర వాహనానికి కారు యాక్సిడెంట్లో బలంగా తలకు గాయాలు కావడంతో ఉటావడిన సూర్యాపేటకు తీసుకుపోవడం జరిగింది ఆ తర్వాత చికిత్స పొందుతూ హాస్పిటల్ లోనే మరణించాడని వారి బంధువులు తుంగతుర్తి పోలీస్ స్టేషన్ కు వెళ్లి రిటర్న్ గా కేసు నమోదు చేయాలని దరఖాస్తు ఇవ్వడంతో తుంగతుర్తి ఎస్సై పోలీసు బృందం కేసు నమోదు చేసుకొని సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం కారు యజమాని పై కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ చేశామన్నారు.

పదోతరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయి రిజల్ట్ తీసుకురావాలి

గురుకుల పాఠశాలల సెక్రెటరీ రమణ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

18నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో గురుకుల పాఠశాలకు గుర్తింపు తేవాలని ప్రతి ఒక్కరూ మంచి జిపిఎస్ సాధించాలని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల సెక్రటరీ రమణకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈమేరకు పాఠశాలలో కొనసాగుతున్న నిర్మాణాలను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనశాలను భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల కళాశాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. అలాగే తరగతి గదులను పరిశీలించి పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఈనెల 18నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులందరూ ధైర్యంతో ఉండి ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో పాఠశాలకు పేరు తీసుకురావాలని మంచి జిపిఏలు సాధించాలని కోరారు. అలాగే ఉత్తమమైన పాఠశాల నిర్వహనకు, పరిశుభ్రతపై విలువైన సూచనలు,సలహాలు, మార్గదర్శకాలు ఇచ్చారు. అలాగే మహిళ సాధికారత, మరియు బాలికా శిశు భద్రత విద్యా కార్యక్రమంలో భాగంగా, కార్యదర్శి కూతురు డాక్టర్ ప్రశంస విద్యార్థులతో సంభాషించి, వారికి సూచనలు చేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీ వెంట పాఠశాల ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, పాఠశాల, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

మురుగు నీటి శుద్ధి కేంద్రం ఎస్టీపీ ని సందర్శించిన ఎమ్మెల్యే ధన్పాల్

గత ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు

త్వరితగతిన పనులు పూర్తి చేసి సంవత్సరంలోగా అందుబాటులోకి తెస్తానని హామీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఖానాపూర్ రోడ్ లో ఉన్న భూగర్భ మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా సందర్శించి పరిశీలించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన దువా ప్రాంతంలోని ఎస్ టి పి 1 యంత్రాల పరిశీలన, మురుగు నీటి శుద్ధికారణ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు దుబ్బ ఎస్టీపీ-1 31.5 ఎమ్మెల్డి సామర్థ్యం గల ప్రాజెక్టు కు అమృత్ పథకం -1 ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ 30 కోట్లు, వాటర్ సప్లై 98 కోట్లు ఖర్చుతో 2017 లో ప్రారంభం అయ్యి 2020 పూర్తి చేయడం జరిగిందని, అయినప్పటికీ గత ప్రభుత్వం, ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు పూర్తిస్తాయిలో అందుబాటులోకి రాలేదు అని అన్నారు. నగరంలో వర్షాకాలం వస్తే ప్రజలు డ్రైనేజీతో నానా ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృత్ 2.%ూ% ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162.81కోట్లు, వాటర్ సప్లై కు 217 కోట్లు విడుదల చేసారని అన్నారు. అవి టెండర్ స్థాయిలో ఉన్నాయని, ప్రభుత్వంతో మాట్లాడి త్వరత గతిన పనులు పూర్తి చేసి సంవత్సరం కాలంలో ప్రజలకు అందుబాటులోకి తెస్తానని హామీయిచ్చారు. అదునాతన ఈ యంత్రాల ద్వారా మురుగు నీటి శుద్ధి చేసి ఆ నీరును వ్యవసాయానికి కూడా వియోగించవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి, డీప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నగేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ యోగేష్, కార్పొరేటర్స్ పంచారెడ్డి ప్రవళిక, ఎర్రం సుదీర్, ఇల్లేందుల మమతా, సవిత రాజు, పార్టీ నాయకులు, భాస్కర్ శివునిరి, మఠం పవన్, అంతి రెడ్డి హరీష్ రెడ్డి, బట్టి కిరి ఆనంద్, కృష్ణ మారవర్, సాయిరామ్, రంజిత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)..

మరో ఆరుగురు అధికారులు కూడా కవిత నివాసానికి చేరుకొని ఢిల్లీ అధికారులకు మద్దతుగా నిలిచారు. అయితే, అదేసమయంలో నివాసంలో సోదాలు నిర్వ హించటమే గాక.. కవితను అరెస్ట్ చేయబోతున్నట్టు బయటకు వార్తలు పొక్క టంతో ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. దాదాపు ఆరు గంటల ప్రాంతంలో బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లు హుటాహుటిన కవిత నివాసానికి చేరుకోగా.. వారిని కూడా పోలీసులు లోనికి అనుమతించలేదు. లోపల ఏం జరుగుతున్నదో తాము తెలుసుకోవాలనీ, తాము కవిత కుటుంబసభ్యులమని పోలీసులతో పాటు ఈడీ అధికారులతో కేటీఆర్, హరీశ్‌లు వాగ్వాదానికి దిగారు. దాదాపు పది నిమిషాల తర్వాత వారిని అధికారులు లోనికి అనుమతించారు. అప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నమోదైన పీఎంఎల్ఏ కేసుకు సంబంధించి నిందితురాలిగా కవితను అరెస్ట్ చేసి, ఢిల్లీకి తీసుకెళ్తున్నట్టు ఒక నోటీసును కవిత భర్తకు ఈడీ అధికారులు అందజేశారు. అంతేగాక, ఆ కేసుకు సంబంధించిన మెమోను కూడా భర్తకు అందజేసినట్టు తెలిసింది.

ప్రత్యేక బందోబస్తు నడుమ ఎయిర్‌పోర్టుకు

కాగా, ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఏ విధంగా కవితను ఢిల్లీకి తీసుకెళ్తారంటూ కేటీఆర్, హరీశ్‌రావులు ఈడీ అధికారులతో వాదించినట్టు తెలిసింది. ఒకవైపు వారి వాదనలు కొనసాగుతుండగానే, ఈడీ అధికారులు కవిత నివాసంలో స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లు, సెల్‌ఫోన్లను సర్దుకొని కవితను ఢిల్లీకి తీసుకెళ్లటానికి రంగాన్ని సిద్ధం చేసుకున్నారు. ముందుగా, వారు రూపొందించుకున్న వ్యూహం ప్రకారమే ఢిల్లీకి రాత్రి 8.45 గంటల ఫ్లైట్‌కు ముందస్తుగా టికెట్లను కూడా సిద్ధం చేసుకున్నారు. ఒకపక్క, వెలుపల ఉద్రిక్త వాతావరణం ఉండగానే రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ప్రత్యేక బందోబస్తు మధ్య ఎయిర్‌పోర్టుకు బయలుదేరి వెళ్లారు.

నేటి సాయంత్రం కోర్టులో హాజరుపర్చే అవకాశం

మరోవైపు, ఢిల్లీలో శనివారం సాయంత్రం 5 గంటల లోపల కోర్టులో హాజరుపరిచే విధంగా ఈడీ అధికారులు సన్నాహాలు పూర్తి చేసుకున్నట్టు తెలిసింది. అంతకముందు, ఢిల్లీలో ఇదే కేసులో తమ కస్టడీలో ఉన్న నిందితుడు అమిత్ అరోరాతో కలిపి కవితను విచారించే అవకాశం ఉన్నదని తెలిసింది. దాదాపు వంద కోట్ల రూపాయలు ఈ స్కామ్‌లో ముడుపులుగా ఆప్ నేతలకు కవిత చెల్లించినట్టు వస్తున్న ఆరోపణలకు సంబంధించి ఇప్పటికే అప్రూవర్‌గా మారిన రామచంద్ర పిళ్లై, మాగుంట రాఘవ, అశోక్‌ల నుంచి సమాచారాన్ని సేకరించిన ఈడీ.. మున్ముందు దర్యాప్తులో కవితపై పకడ్బందీగా ఉచ్చును బిగించటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలిసింది. ఈ స్కామ్‌లో ఇదివరకే అరెస్టయిన ఆప్ మంత్రి మనీశ్ సిసోడియా, మరికొందరికి బెయిల్ రావటం అతికష్టంగా మారిన నేపథ్యంలో కవిత కూడా ఆ ఇబ్బందులను ఎదుర్కోక తప్పదనే వాదన న్యాయ నిపుణుల నుంచి వినిపిస్తున్నది.

నేడే ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)..

2019లో సార్వత్రిక ఎన్నికల కోసం మార్చి 10న ఈసీఐ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. అయితే ఈసారి దాదాపు వారం రోజులు ఆలస్యంగా షెడ్యూల్ విడుదలవుతోంది. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా దేశ వ్యాప్తంగా మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిసింది. మొదటి దశ ఏప్రిల్ 11, రెండో దశ ఏప్రిల్ 18, మూడో దశ ఏప్రిల్ 23, నాలుగో దశ ఏప్రిల్ 29 , ఐదో దశ మే 6, ఆరో దశ మే 12, ఏడో దశ మే 19న ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు ఫలితాలు మాత్రం మే 23న వెల్లడించారు. ఇందులో మొదటి దశలోనే తెలంగాణ, ఏపీలో ఎన్నికలు ముగిశాయి. ఈసారి కూడా తొలి దశలోనే తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలను ముగించే అవకాశం ఉంది. కాగా 2014లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగానే ఏపీ, తెలంగాణలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అయితే 2018లో కేసీఆర్ ముందస్తుకు వెళ్లడంతో తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో మార్పులు వచ్చాయి. దీంతో ఈసారి ఏపీ రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరగనున్నాయి.

నూతన ఈసీల బాధ్యతల స్వీకరణ

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ)లో నూతన ఎలక్షన్ కమిషనర్లుగా(ఈసీ) మాజీ ఐఏఎస్ అధికారులు సుఖ్ బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్వర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. వీరిద్దరిని నూతన ఈసీలుగా నియమిస్తూ కేంద్ర న్యాయ శాఖ గురువారం రాత్రి గెజిట్ విడుదల చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయమే నిర్వచన్ సదన్ లో నూతన ఈసీలుగా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజీవ్ కుమార్ నేతృత్వంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్, నిర్వాహణ, దశల వారీ ఎన్నికల తేదీలు, ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను శనివారం విడుదల చేయనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066